కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం

8న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్

బీజేపీ ధ్వంద విధానన్ని మానుకోవాలి

విద్యార్థి, యువజన సంఘాల అధ్వర్యం లో రౌండ్ టేబుల్ సమావేశం

విశాలాంధ్ర - తిరుపతి : స్థానిక తిరుపతిలోని బైరగిపట్టేడ జీయస్కె భవన్ లో విద్యార్థి, యువజన సంఘాల అధ్వర్యం లో రౌండ్ టేబుల్ సమావేశాన్ని బండి చలపతి (ఏఐఎస్ఎఫ్) అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జయ చంద్ర, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కత్తి రవి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాధవ్ కృష్ణ, పీడిఎస్యూ మహేష్, ఆమ్ఆద్మీ నగేష్, ఎన్ఎస్ యు.ఐ జావిద్, ఆమ్ఆద్మీ విద్యార్థి విభాగం జగదీష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పట్ల కేంద్ర ప్రభుత్వం ధ్వందవైఖరిని వ్యవహరిస్తుందని రాష్ట్రము లోని ప్రభుత్వ రంగ సంస్థలాన్నిటిని ప్రయివేటి కరణ చేస్తుందన్నారు.కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం 8న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని విద్యార్థి యువజన నాయకులు పిలుపునిచ్చారు.అనేక త్యాగాలతో విద్యార్థి యువజన నాయకుల 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడాన్ని నిరసిస్తూ జరుగుతున్న పోరాటం నవంబర్ 8 నాటికి వెయ్యి రోజులు అవుతున్న సందర్భంగా వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ప్రత్యక్ష ఆందోళనలో పాల్గొనడంతో పాటు నవంబర్ 8వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ కి పిలుపునిచ్చారు.. లాభాలు వస్తున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు .ఈ ఫ్యాక్టరీ అనుబంధంగా గనులు కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు .ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాది మందికి ఉపయోగపడుతున్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ పోరాడిన అమరవీరుల త్యాగాలు స్పూర్తితో విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలు ఐక్యం చేస్తామన్నారు. వెనుకబడిన రాయలసీమ ప్రాంతం లో కడపలో ఉక్కు పరిశ్రమ ను ఏర్పాటు చేస్తామని , విభజన చట్టంలో పేర్కొన్న హామీ ఇంతవరకు ఏ మాత్రం అమలు చేయలేదని తెలిపారు. కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అయితే లక్షలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని తద్వారా ఈ ప్రాంతంలో కరువు, వలసలు, ఆత్మహత్యలు తగ్గుతాయని తెలిపారు. ఇప్పటికీ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు ఒకసారి చంద్రబాబు నాయుడు గారు ఒకసారి ఇప్పుడు ఉన్నటువంటి ముఖ్యమంత్రి రెండుసార్లు శంకుస్థాపనలకే పరిమితమయ్యారే తప్ప ఇప్పటివరకు ఒక ఇటుక కూడా పెట్టలేదని వారు ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ పెద్దలు నిద్ర నటిస్తున్నారని రాష్ట్ర ప్రయోజనాల కంటే ముఖ్యమంత్రికి వ్యక్తిగత ప్రయోజనాలు ఎక్కువ అయ్యాయని ఆరోపించారు. కేసుల భయంతో మోడీ ముందు మోకరిల్లుతున్నారని వారు అన్నారు. రాష్ట్ర విభజన హామీలలో ప్రధానమైన కడప ఉక్కు ఫ్యాక్టరీ కోసం కేంద్రం ఒక్క పైసా కూడా నిధులు కేటాయించక పోవడం సిగ్గుచేటు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి స్థానిక యువతికి ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు.. నవంబర్ 8వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా కేజీ టు పేజీ వరకు జరిగే విద్యాసంస్థల బంద్ కు ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపే సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ నెల 31న సీపీఎం ఆఫీస్ లో పోస్టర్ లు విడుదల, నవంబర్ రెండు, మూడు తారీకుల్లో విద్యాసంస్థ లకు నోటీసు లు అందచేయటం, నవంబర్ 5న ప్రయివేట్ స్కూల్స్ అసోసియేషన్ తో సమావేశం, నవంబర్ 6న టౌన్ లో బైక్ ర్యాలీ నిర్వహిస్తామని తెలియ చేసారు.ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సుందర్ రాజు, ఓం రాజ్, హరి కృష్ణ, సురేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి, అక్బర్, ప్రసన్న, అశోక్, శీను ,డి.వై.ఎఫ్.ఐ నాయకులు సురేష్,అజయ్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రామ కృష్ణ, శ్రీను పాల్గొన్నారు.

ఈ - క్రాప్ కచ్చితంగా నమోదు చేయాలి

విశాలాంధ్ర - యర్రవారిపాలెం: మండలంలో ఖరీఫ్-2023 సీజన్ లో 3288 మంది రైతులకు 9451 ఎకరాలలో పంటల సాగు మరియు - క్రాప్ పూర్తిచేయుట జరిగినది. మండలంలోని గ్రామాలలో అన్ని రైతు భరోసా కేంద్రాల వద్ద ఈ నెల 26-10-2023 వ తేదీ నుండి 29-10-2023 వరకు -క్రాప్ ముసాయిదా జాబితాను సామాజిక తనిఖీ కొరకు ప్రదర్శించడబడుతుంది, మరియు గ్రామ సభలు కూడా నిర్వహించబడతాయి. ఈ గ్రామసభలలో రైతు భరోసా కేంద్రాల సిబ్బంది ముసాయిదా జాబితాలో వున్న రైతుల క్రాప్ నమోదు అన్నీ వివరములను సమగ్రముగా చదివి వినిపించడం జరుగుతుంది. కావున రైతు సోదరులు మీ రైతు భరోసా కేంద్రంలో సామాజిక తనిఖీ కొరకు ప్రదర్శించబడిన ముసాయిదా జాబితాను పరిశీలించి, అభ్యంతరములు ఏమైనా ఉన్నట్లైతే సవరణ కొరకు మీ రైతు భరోసా కేంద్రములో వున్న వి.ఏ.ఏ/ వి.హెచ్.ఏ / వి.ఎస్.ఏ.లను సంప్రదించి అభ్యంతరములు వ్రాతపూర్వకముగా తెలియచేయవలసినదిగా కోరుచున్నాము. ఈ-క్రాప్ ఖరీఫ్ - 2023 సీజన్ సవరణ కొరకు ఇది ఆఖరి అవకాశం. తుది జాబితా ప్రదర్శన తరువాత ఎటువంటి మార్పులు మరియు చేర్పులు చేయబడవు అని మండల వ్యవసాయాధికార తెలిపారు.

ఎస్వీసిఈలో విద్యార్థి సంఘం ప్రారంభం

విశాలాంధ్ర - తిరుపతి : స్థానిక కరకంబాడి రోడ్డులో ఉన్న ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగ ఆధ్వర్యంలో జాతీయ సంస్థ ఐఈ టీఈ విద్యార్థి సంఘం మరియు ఈసీఈ విభాగం స్టూడెంట్ అసోసియేషన్ లు సంయుక్తంగా 2023-23 విద్యా సంవత్సరానికి ప్రారంభోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి ఎస్ వి ఈ సి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి చంద్రశేఖర రావు, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ డి శ్రీనివాసులు రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో అసోసియేషన్ ఘనంగా ప్రారంభించారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి అసోసియేషన్స్ వల్ల విద్యార్థులలో ఆర్గనైజింగ్ స్కిల్స్ తో పాటు ఉద్యోగాలకు కావాల్సిన వ్యక్తిగత వికాసం ,నైపుణ్యం, నేర్పు తదితర విషయాలపై పట్టు ,అవగాహన కలుగుతుందని కావున విద్యార్థులు ప్రతి ఒక్కరు ఈ అసోసియేషన్ కార్యక్రమాలలో పాల్గొనాలని ఆయన సూచించారు .ఎస్ వి ఈ సి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి చంద్రశేఖర్ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు పత్ర సమర్పణ, పోస్టర్ ప్రజెంటేషన్, క్విజ్, ప్రాజెక్ట్ ఎక్స్ పో వంటి పోటీలు నిర్వహించడం జరుగుతుందని ప్రతి విద్యార్థి అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం విభాగాధిపతి డాక్టర్ డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అకాడమిక్స్ తో పాటు వ్యక్తిగత నేర్పు వికాసం వివిధ పోటీలలో పాల్గొనడం ద్వారా సాధించవచ్చు అని తెలిపారు. అనంతరం ఈసీఈ విభాగానికి సంబంధించిన ఎలక్ట్రో జైన్ పుస్తకాన్ని ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కన్వీనర్లు డాక్టర్ సల్మా ,రాజేష్, విద్యార్థిని విద్యార్థులు , అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి బస్సుయాత్ర తుస్సు యాత్రే...

సామాజిక న్యాయం టిడిపికే సాధ్యం: టిడిపి

విశాలాంధ్ర - తిరుపతి సిటీ : సామాజిక న్యాయా నికి గొంతు కోసి నేడు మరోసారి ఓట్లు దండుకోవడానికి సామాజిక బస్సుయాత్రతో వైకాపా నేతలు సిద్ధమయ్యారని తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు చినబాబు (వట్టికుంట శంకర్ నారాయణ) అభిప్రాయపడ్డారు. తిరుపతి ప్రెస్ క్లబ్లో శుక్రవారం మీడియా ముందు టిడిపి లోని అన్ని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బిసి వర్గాలకు చెందిన నాయకులు విశ్వనాథం,నాగరాజు, అబ్దుల్, గెంజి సుధాకర్ , రామచంద్రారెడ్డి , ముని యాదవ్ , మున్ఆఫ్ ,డేనియల్ , సుబ్బరాయుడు ,రమేష్,చంద్ర తదితరులతో కలిసి చినబాబు మాట్లాడుతూ. వైకాపా 54 నెలల పాలనలో చరిత్రలో జరగని విధంగా గందరగోళం సృష్టించిందని ఆరోపించారు.కబ్జాలు , దౌర్జన్యాలు ,దాడులతో పాటు నీచరాజకీయాలు చేసిన వైసీపీకి ఓటు అడిగే అర్హత లేదని దుయ్యబట్టారు.అన్ని కులాలకు సమన్యాయం చేసేది.తెలుగుదేశం పార్టీయేనని 1982లో ఎన్టీఆర్ స్థాపించినప్పటి నుండి నేటికీ అదే కోవలో పయనిస్తున్నదని కొనియాడారు.నేడు ఫ్యాన్ పాలక పార్టీ రెండక్షరాల ఓసి కులానికి మాత్రమే ప్రాధాన్యతనిస్తున్నదని.వైకాపా. అంటేనే కేరాఫ్ రెడ్డి ప్రభుత్వం అని ముద్ర పడిందన్నారు. ప్రస్తుత వైసిపి పాలనలో ఇంటి పన్నులు,రిజిస్ట్రేషన్ చార్జెస్,ప్రతి వస్తువును పెంచి ప్రజలకు భారం గా చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాజిక బస్సుయాత్ర ను విజయవంతం చేయడం కోసం ప్రజలు ట్రాఫిక్ సమస్యలను అనుభవించారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎస్సీ స్టడీ సర్కిల్ సందర్శించిన జూపూడి

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్: తిరుపతికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారులు జూపూడి ప్రభాకర్ రావు చెన్నారెడ్డి పిఇ కాలనీలోని ఎస్సీ స్టడీ సర్కిల్ ను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రూప్ 2 కాంపిటేటివ్ ఎక్సమ్ ప్రిపేర్ అవుతున్న విద్యార్థిని విద్యార్థులకు దాదాపు ఒక గంట సమయం వెచ్చించి స్పేస్ కి సంబంధించిన మార్ప్ గురించి రాకెట్ల గురించి, సామాజిక న్యాయం కరెంట్ అఫైర్స్ గురించి, ఏ విధంగా గ్రూప్స్ కి ప్రిపేర్ అవ్వాలి అనే అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ సోషల్ వెల్ఫేర్ చెన్నయ్య, ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ జేఏసీ చైర్మన్ ఎలమంచిలి ప్రవీణ్, పాత్రరాజు, మల్లారపు మధు, జియో రత్నం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకై పటిష్ట చర్యలు : ఎస్పీ

విశాలాంధ్ర - పాకాల : పాకాల పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకై పటిష్ట చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం పాకాల పోలీస్ స్టేషన్ ను ఎస్పీ తనిఖీ చేశారు. స్టేషన్ లోని పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకాల పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు జాతీయ రహదారులు ఉండటం వల్ల రోడ్డు ప్రమాదాల సంఖ్య ఎక్కువగా నమోదవుతున్నదని దీనిపై ప్రత్యేక దృష్టి సారించామ న్నారు .ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి అక్కడ సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయ గొడవలపై దృష్టి పెడుతున్నామన్నారు. గతంలో గొడవలు జరిగిన ప్రాంతాలను గుర్తించి అటువంటి చోట్ల తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి సబ్ డివిజన్ డిఎస్పి యశ్వంత్ , సర్కిల్ ఇన్స్ పెక్టర్ ఓబులేసు , ఎస్సై రామకృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

నా మట్టి-నా దేశం

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : వరదయ్యపాలెం మండల కళశాన్నితిరుపతి మరియు చిత్తూరు జిల్లాల నా మట్టీ - నా దేశం కార్యక్రమ ఇన్చార్జి టి. సిద్దలయ్య డిల్లి ప్రయాణ సంధర్భంగా ఆయనకు కలిశాన్ని అందజేయడం జరిగింది ,ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పురుషోత్తం మాట్లాడుతూ,నా మట్టి నా దేశం అనే కార్యక్రమం దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన వార్ని పకార్థాల కోసం రాజధాని డిల్లీలో 600 వందల ఎకరాలలో స్మృతి వనం నిర్మాణం చేపట్టిన గౌరవ ప్రధాన నరేంద్ర మోదిజీ గారు ఈ కార్యక్రమం దేశ వ్యాప్తంగా భాగస్వామ్యం కావాలని కోరిక మేరకు భారతదేశం మొత్తం నా మట్టి నా దేశం అనే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతి గ్రామంలో మట్టి సేకరణ కార్యక్రమం చేపట్టారు అందులో భాగంగా వరదయ్యపాలెం మండలం నుంచి మట్టి సేకరణ కార్యక్రమం జరిగింది,ఆ మట్టిని కలశం ద్వారా పవిత్రంగా ఢిల్లీ పర్యటనకి బయలుదేరిన టి.సిద్దలయ్య ద్వారా వరదయ్యపాలెం మండలం నుంచి మట్టిని సేకరించిన కలశాన్ని పంపించామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు వేలూరు. పురుషోత్తం,జిల్లా యువ మోర్చా కార్యదర్శి కె.డిల్లిప్రకాష్, మండల ఉపాధ్యక్షులు బి. సుబ్రమణ్యం, మండల ప్రధాన కార్యదర్శి వి.సూర్యనారాయణ,మండల యస్సీ మోర్చా అధ్యక్షులు.బి. యేసు,మండల కార్యదర్శి శేఖర్,మండల కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి యం.రాంబాబు, యస్టీ మోర్చా కార్యదర్శి ఎలుమలై, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రోటరీ వెస్ట్‌క్లబ్‌చే సరుకుల పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : రోటరీ క్లబ్ వెస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక టౌన్ హాలులో దివ్యాంగులకు నెలకు సరిపడా సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీనియర్ రొటేరియన్ ఎల్లసిరి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ వెస్ట్ క్లబ్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తుందన్నారు. అందులో భాగంగా దివ్యాంగులకు సరుకులు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. వెస్ట్ క్లబ్ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని, క్లబ్ కి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి దాతగా వ్యవహరించిన రొటేరియన్ యమహా సుబ్రహ్మణ్యంకు క్లబ్ అధ్యక్షులు సనత్ కుమార్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే యమహా సుబ్రహ్మణ్యం దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మిడి శ్రీనివాసులు, సూర్య ఫ్యాన్సీ సుబ్రహ్మణ్యం, ఎం శ్రీనివాసులు, బలరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు : ఎస్ఐ

విశాలాంధ్ర - గూడూరు : నారాయణ ఇంజినీరింగ్ కళాశాల గూడూరు లో శుక్రవారం యాంటీ ర్యాగింగ్ అవేర్నెస్ ప్రోగ్రామ్ నిర్వహించారు. తొలుత ప్రిన్సిపల్ డాక్టర్ వి. రవి ప్రసాద్ విద్యార్థులనుద్దేశించి ఏఐసిటిఈ, యుజిసి, జెఎన్టీ యూనివర్సిటీ యాంటీ ర్యాగింగ్ మార్గదర్శకాల గురించి వివరించారు. ఇలాంటి ర్యాగింగ్ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన పరిణామాలను కూడా వివరించారు. ఎవరైనా, ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా, ర్యాగింగ్ కు పాల్పడినా, ప్రోత్సహించినా, ప్రచారం చేసినా, ఏదైనా విద్యాసంస్థ లోపల నేరం రుజువైన తర్వాత శిక్షించబడతారన్నారు. రెండు ఏళ్ల వరకు పొడిగించబడే జైలు శిక్ష కానీ పది వేల రూపాయల వరకు పొడిగించబడే జరిమానా విధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి. రవి ప్రసాద్, యాంటీ ర్యాగింగ్ సెల్ సభ్యులు, యాంటీ ర్యాగింగ్ సెల్ కన్వీనర్ డాక్టర్ బి.వి.కృష్ణయ్య, ఏఓ కొండారెడ్డి పాల్గొన్నారు.

మైనింగ్ మాఫియాకు అధికారులు, పోలీసుల సహకారం

మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ధ్వజం

మాజీ ఎమ్మెల్యే పాశం హౌస్ అరెస్ట్

విశాలాంధ్ర - గూడూరు : వైసిపి నాయకుల ఒత్తిడిలకు పోలీస్ శాఖ అధికారులు ఎస్సీ ఎస్టీలపై అట్రాసిటీ కేసులు నమోదు చేసి న్యాయస్థానాల్లో అభాసుపాలు అవుతూ , వైసీపీ నాయకుల అక్రమ మైనింగ్ కు సహకరిస్తూ మైనింగ్ శాఖ అధికారులు పనిచేస్తుంటే అక్రమ మైనింగ్ కు పోలీస్ శాఖ కావలాకాస్తుందని గూడూరు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ తీవ్రంగా ఆరోపించారు. సైదాపురం మండలంలో జరుగుతున్న అక్రమ మైనింగ్ మైన్స్ పరిశీలనకు తెలుగుదేశం పార్టీ నెల్లూరు జిల్లా కమిటీ పిలుపు ఇవ్వడంతో ముందస్తు చర్యల్లో భాగంగా శుక్రవారం గూడూరు పట్టణంలోని గూడూరు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ నివాసంలో ఆయనను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు .గూడూరు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ హౌస్ అరెస్టును నిరసిస్తూ పోలీసులతో వాగ్వాదానికి దిగారు . ఈ సందర్భంగా గూడూరు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గంలో అత్యంత విలువైన ఖనిజ సంపద ఉందని తెలిపారు. వైసీపీ నాయకులు అక్రమ మైనింగ్ తో వేల కోట్ల రూపాయల విలువచేసే ఖనిజ సంపదను బాహాటంగా దోచుకుంటుంటే మైనింగ్ శాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. అదేవిధంగా పోలీస్ శాఖ అధికారులు కూడా కళ్ల ముందే వందలాది లారీల్లో ఖనిజాలు తరలి వెళ్తుంటే చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని ఆరాపించారు . సైదాపురం మండలంలో జరుగుతున్న అక్రమ మైనింగ్ రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలి అన్న ఉద్దేశంతో అక్రమ మైన్స్ ను పరిశీలించేందుకు తెలుగుదేశం పార్టీ నాయకులు వెళుతుంటే హౌస్ అరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు . సైదాపురంలో జరుగుతున్న మైనింగ్ పై విచారణ కమిటీ వేసి నిజాలను వెలికి తీయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . కనీసం వివాహాలకు వెళ్లి వధూవరులను ఆశీర్వదించే అవకాశం కూడా ఇవ్వకుండా పోలీసులు నిర్బంధించడం హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వరరాజు, చెంచురామయ్య, ఇబ్రాయిల్ కుమార్, రవీందర్ రెడ్డి ,రహీం ,పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

వినాయక స్వామికి వైభవంగా పూజలు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు రెండ పట్టణంలోని గాంధీ నగర్ లో ఇటీవల దాతల సహకారంతో నిర్మించిన వినాయక స్వామి గుడిలో 40 రోజులు నుండి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. శుక్రవారం దేవస్థాన కమిటీ సభ్యులు కొండల విద్యాసాగర్ నాయుడు కలశం ఎత్తుకొని అంగరంగ వైభవంగా మేళతా ళాలతో భక్తులతో కలిసి స్వామి, అమ్మవార్లకు వారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. దేవస్థాన కమి టీ సభ్యులు. భక్తులందరూ స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో కొండల విద్యాసాగర్ నాయుడు, చెరుకూరు మురళి, ఆర్ముగం ప్రభు, రమేష్ రెడ్డి, వెంకటేశ్వర్లు నాయుడు, దాము నాయుడు, ఉదయ్, సురేష్ నాయుడు, రావూరు సురేంద్ర, పురుషోత్తం, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గద్దర్ స్ఫూర్తి ఈ తరానికి అవసరం

---- పుస్తక ఆవిష్కరణలో ప్రముఖులు ----

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంసెనేట్ హాల్ నందు గద్దర్ స్ఫూర్తి పుస్తకావిష్కరణ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆంధ్ర నాడు దినపత్రిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వక్తలు ప్రసంగిస్తూ గద్దర్ ఆలోచనలు, ఆయన సాహిత్యం, పోరాట పటిమ, అన్ని వర్గాలను ఆకట్టుకున్నదని కొనియాడారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన ఎస్వీ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ ప్రిన్సిపల్ ఆచార్య పద్మనాభం మాట్లాడుతూ అణగారిన వర్గాలనుజాగృతం చేయడంలో ముందడుగు వేశారని ఆ ముందడుగును ముందుకు తీసుకుపోవాల్సిన ఆవశ్యకత భవిష్యత్ తరాల మీద ఉన్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావాల్సిన గద్దర్ కుమార్తె డాక్టర్ శ్రీమతి వెన్నెల రాలేకపోవడంతో ఆమె తన ఫోన్ సందేశాన్ని వినిపిస్తూ ఇంత బహుత్తర కార్యక్రమానికి రాలేనందుకు విచారం వ్యక్తం చేస్తూ తన తండ్రి ఆశయాలను ఆలోచనలను అంబేద్కర్ రాజ్యాంగాన్ని పరిరక్షించాలని దానిని ప్రతి ఇంటికి చేర్చాలని అది జరిగినప్పుడే గద్దర్ ఆశయ సాధన సిద్ధిస్తుందని ఆమె వ్యాఖ్యని%శీ%చారు. ఈ సందర్భంగా తన తండ్రి పాడిన ఒక పాట విచ్చేసిన సభికులకు వినిపించారు. మరో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్ ఎం ఉమామహేశ్వరరావు ప్రసంగిస్తూ సోషల్ మీడియా రాజ్యమేలుతున్న ప్రస్తుత కాలంలో గద్దర్ లాంటి విప్లవాత్మక ఆలోచనలు అవసరమని, ప్రస్తుత సమాజంలో రహస్య విప్లవం జరుగుతోందని అది త్వరలోనే విస్ఫోటం జరుగుతుందన్నారు. ఆ విస్ఫోటనం జరిగినప్పుడే ప్రజల్లో ప్రశ్నించే తత్వం పెరిగి పాలనలో పారదర్శకత పెరుగుతుందన్నారు. గద్దర్ స్ఫూర్తి పుస్తక రచన వ్యయప్రయాసలకు వేసినటువంటి పల్నాటి శ్రీరామ్ కు అభినందనలు తెలియజేశారు. మరో అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ అధ్యక్షులు నూక తోటి బాబురావు ప్రసంగిస్తూ అంబేద్కర్ ఆశయాలను రాజ్యాంగ స్ఫూర్తిని వ్యాప్తింపజేయడంలో గద్దర్ అగ్రగన్యుడని తన ఆట,పాటతో అణగారిన ప్రజానీకానికి గొంతులో నీరు పోసి తట్టి లేపారని కొనియాడారు. గద్దర్ స్ఫూర్తి పుస్తక సంపాదకులు శ్రీరామ్ మాట్లాడుతూ ఇందులో 176 మంది సమకాలిన, ఉద్యమ వాసనలు తెలిసిన వారితో ఆయనకు ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారన్నారు. ఇది ఒక చరిత్ర పుస్తకం కాగలరని ప్రగాఢ విశ్వాసాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమాన్ని చేసిన మరో అతిథి రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు వి. అంజయ్య మాట్లాడుతూ ఈ పుస్తకంలో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు సామాజిక స్పృహ కలిగిన ఉద్యమ వాసనలు పసిగట్టిన అనేకమంది గద్దర్ గూర్చి వ్రాయడం ఒక చరిత్ర కాగలరని అన్నారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి ఉపన్యసిస్తూ పేద బడుగు బలహీన వర్గాల ఆయన పాట ఓ గొంతుక అని ప్రశ్నించలేని వారి గొంతుక అయ్యారని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో ప్రముఖ రచయిత గొడుగు చింత గోవిందయ్య డాక్టర్ వెంకట్ నారాయణ, ఆచార్య శ్యామ్ డేవిడ్ ,ఆంధ్ర నాడు హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

కైలాస సదన్ అతిథి గృహం పనులు వేగవంతం చేయండి

- అధికారులను ఆదేశించిన ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : భక్తులకి సౌకర్యార్థం అతి గృహాలు వద్ద కైలాస సదన్, గంగా సదన్ మధ్యలో చేపడుతున్న కాంక్రీట్ రోడ్డు పనులను వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులను శ్రీకాళహస్తీశ్వరాలయ ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆదేశించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే కైలాసదన్, గంగా సదన్ అతిథి గృహాలు వద్ద ఆరు లక్షలతో కాంక్రీట్ రోడ్డు పనులను శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ఇంజనీరింగ్ శాఖ అధికారులుతో కలిసి పరిశీలించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకి సౌకర్యార్థం అతి గృహాలు వద్ద కైలాస సదన్, గంగా సదన్ మధ్యలో సుమారు 6 లక్షల రూపాయలతో చేపడుతున్న కాంక్రీట్ రోడ్డుని పనులు వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులు సూచించారు. అదేవిధంగా ఎక్కడ కూడా పనులలో రాజీ వద్దని, నాణ్యతగా పనులు కలిగి ఉండాలని కాంట్రాక్టర్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూక రత్నం, డిప్యూటీ ఇఓ జె వెంకటసుబ్బయ్య, ఏఈ రాజేశ్వరి, దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

నాబిడ్డ అభినయ్‌ని ఎమ్మెల్యేగా గెలిపించండి

---- తిరుపతి వాసులకు భూమన కరుణాకర రెడ్డి విజ్ఞప్తి ----

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: తిరుపతిని అన్ని విధాలా అభివృద్ధిలో పరుగులు పెట్టించి, 40 ఏళ్ల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిన నా బిడ్డ భూమన అభినయ్ రెడ్డికి అన్ని అర్హతలు ఉన్నాయని భావించి రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించి ఆదరించాలని టీటీడీ చైర్మన్, ప్రస్తుత తిరుపతి ఎమ్మెల్యే అయిన భూమన కరుణాకర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అదే సమయంలో అర్హత లేదని మీరు భావిస్తే ఓడించండి...అని కూడా ఉద్వేగ భరితంగా ప్రసంగించారు. సాధికార యాత్రలో భాగంగా శుక్రవారం తిరుపతి లో ప్రచారం చేపట్టారు. కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ తనకు పుత్ర వాత్సల్యం లేదని.... బిడ్డలే వద్దనుకున్న దశలో చాలా ఆలస్యంగా అభినయ్ పుట్టాడని కుటుంబ వివరాలను వెల్లడించారు.

సామాజిక సాధికార బస్సు యాత్రను పాదయాత్రగా మలిచిన రూపశిల్పి విజయ సాయి రెడ్డి అని వ్యాఖ్యానించారు. ఊహలకు అందని స్థాయిలో పాదయాత్ర విజయ వంతమైందన్నారు.

53 సంవత్సరాలుగా రాజకీయాలు చేస్తున్నా....: నక్సల్బరీ ఉద్యమ ప్రభావం ఎక్కువ ప్రమేయంతో రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. రాజకీయం అంటే ఆశయమే తప్ప ఆశగా బతకలేదని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ కాలంలో దేశం లోనే అరెస్టు అయిన అతి చిన్న వయస్కుడిని తానే అని భూమన కరుణాకర్ రెడ్డి వివరించారు. రాజకీయ నాయకుల పిల్లలంటే ఎన్నో లక్షణాలు ఉంటాయనీ...., కానీ తన కొడుక్కి అలాంటి అవ లక్షణాలు లేవని చెప్పడానికే ఇదంతా చెబుతున్నానని తెలిపారు.

నా కొడుకు నాకంటే చదవరి అంటే గర్వంగా ఉంది: వైఎస్ కుటుంబమే నా శ్వాస, రక్తం అని స్పష్టం చేశారు. ఈ రోజు నాకొడుకుని అలాగే జగనన్నకు అప్పగించానని చెప్పారు. జగన్ ఇచ్చిన స్నేహ హస్తం కారణంగానే తిరుపతి అభివృద్ధి సాధ్యమైందన్నారు. తిరుపతి లో రోడ్లు నిర్మించి, వేలాది ఎకరాల స్థలాన్ని అందుబాటులోకి తెచ్చాం అన్నారు. అర్హత ఉంటే అభినయ్ ని గెలిపించండి, అర్హత లేకపోతే ఓడించండి అంటూ ప్రసంగం సాగించారు. మంచి చేసేవాడని భావిస్తేనే అభినయ్ ని అక్కున చేర్చుకోండని వినమ్రంగా వేడుకున్నారు.

జనం మెచ్చిన జననేత మా సంజీవయ్య

గోపీనాథ్ కు వైసిపి టికెట్ ఎవరిచ్చారు...?

తప్పుడు ప్రచారాలు తగదు : పాలూరు దశరథరామిరెడ్డి

విశాలాంధ్ర - నాయుడుపేట : సూళ్లూరుపేట నియోజకవర్గ వైసిపి టికెట్ విషయంలో అగ్గిరాజుకుంది.స్థానిక ఎమ్మెల్యే సంజీవయ్య కు సీటు రాకుండా ఉండేందుకు పలువురు శతవిధాలుగా తెర వెనుక ప్రయత్నాలు చేస్తున్నారు. స్థానికంగా మంచి పేరు ఉన్న డాక్టర్ గోపీనాథ్ కు టికెట్ తనకే ఖాయం అయ్యిందని చెప్పుకుంటూ స్థానిక ఎమ్మెల్యే కు వ్యతిరేకంగా ఉన్న నాయకులను ఒక తాటి మీదకు తేవడానికి పలువురు నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారని వార్తలు గుప్పుమంటున్నాయి. ఈ వివాదంపై శుక్రవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి,రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ పాలూరు దశరథ రామిరెడ్డి నాయుడుపేట ఆర్ అండ్ బి అతిథి గృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ ప్రచారాలను ఖండించారు.డాక్టర్ గోపీనాథ్ కు టికెట్ ఎవరిచ్చారో తెలపాలని,తప్పుడు ప్రచారాలు చేస్తూ,నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలను అయోమయానికి గురి చేయడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు.తానే అభ్యర్థిగా ప్రకటించుకుని ప్రచారం చేసుకుంటున్న గోపీనాథ్ పై సీఎం జగన్మోహన్ రెడ్డికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ,పీఆర్పీ పార్టీల టికెట్ల కోసం ప్రయత్నం చేసి, ఏనాడు పార్టీ జెండా మోయని,వైసిపి కార్యకర్త కానీ గోపీనాథ్ నియోజకవర్గ వైసిపి అభ్యర్థిగా తనకు తాను ప్రకటించుకోవడం, సంజీవయ్యకు టికెట్ రాదని చెప్పడం సరైన విధానం కాదన్నారు.2024 ఎన్నికల్లో కిలివేటి సంజీవయ్య వైసిపి అభ్యర్థిగా పోటీ చేసి గెలిసి మంత్రి అవుతారన్న ఆశాభావం వ్యక్తం చేశారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసే వారు ఎంతటి వారైనా అధిష్టానం చర్యలు తీసుకుంటుందన్నారు.స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పై దుష్ప్రచారాలు చేయడం తగదన్నారు.తెలుగుదేశం పార్టీ వారు కోట్ల రూపాయలు ఇస్తామని ప్రలోభ పెట్టినప్పటికీ నిజాయితీ, నిబద్ధత గల ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నమ్ముకున్న పార్టీకి ద్రోహం చేయకుండా పార్టీలో కొనసాగుతూ రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిసి ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య రెడ్డి సామాజిక వర్గానికి వ్యతిరేకం అంటూ చేస్తున్న ప్రచారాలు ఆయన ఖండించారు.వాస్తవానికి రెడ్డి సామాజిక వర్గంలోనే వర్గాలు ఉన్నాయని తెలియజేశారు. ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఇచ్చి,పదవులు ఇచ్చారని తెలిపారు.రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే సంజీవయ్య గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. మున్సిపల్ కౌన్సిలర్ దారా రవి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వై నాట్ 175 నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన బస్సుయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు.సీఎం జగన్మోహన్ రెడ్డి పరిపాలన పట్ల ఆకర్షితులైన ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గం లోని నాయుడుపేట, సూళ్లూరుపేటలకు చెందిన కొందరు వైసీపీ నాయకులు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పై వ్యక్తిగత కక్షతో ఆయనకు సీటు రాకూడదూ.. ఇవ్వకూడ దుఅంటూ దుష్ప్రచారాలు చేస్తూ ప్రతిపక్షానికి అవకాశాలు కల్పి స్తున్నారని అన్నారు.ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పార్టీలకతీతంగా అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ,అలాంటి ఎమ్మెల్యే పై దుష్ప్రచారాలు మానుకోవాలని సూచిం చారు.తిరుపతిలో విజయసాయిరెడ్డి నిర్వహించిన సమావేశంలో మనస్పర్ధలు ఉంటే సర్దుకుని పనిచేసి పార్టీని గెలిపించాలని విజయసాయి రెడ్డి సూచించినట్లు గుర్తు చేశారు.తిరుపతి సమావే శంలో కొందరు నాయకులు మూడోసారి ఎమ్మెల్యేగా కెలివేటి సంజీ వయ్య అవసరం లేదని విజయసాయిరెడ్డి దృష్టికి తీసుకువచ్చిన నాయకులు అనేక ఏళ్లుగా అనుభవిస్తున్న పార్టీ పదవులను మరొ కరికి ఇవ్వగలరా అని ప్రశ్నించారు.ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య వద్ద లబ్ధి పొందిన కొందరు నాయకులు వారు చేస్తున్న పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు, చట్ట వ్యతిరేక కార్యక్రమాలను ఖండిస్తున్న ఎమ్మెల్యే సంజీవయ్య పై దుష్ప్రచారాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రానున్న ఎన్నికల్లో సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మూడోసారి సూళ్లూరుపేట అభ్య ర్థిగా ప్రకటిస్తారని,సంజీవయ్య గెలిచి మంత్రి పదవి చేపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు.తాము సంజీవయ్య వెంట నడిచి ఆయన గెలుపు కోసం కృషి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం పట్టణ అధ్యక్షులు కావేరిపాకం భాను ప్రసాద్,యువజన విభాగం నాయకులు కావేరి పాకం అశోక్ కుమార్,గంధవల్లి సిద్దయ్య, దొంతాల రాజశేఖర్ రెడ్డి,కె చందు,భావన్,షేక్ జిలాని,అనపల్లి లక్ష్మయ్య,కుంపటి శీను తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

రాష్ట్రస్థాయి క్రీడలకు డియంపురం విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - కార్వేటి నగరం : ఈనెల 26వ తేదీన ఎస్ ఆర్ ఎస్ గవర్నమెంట్ హై స్కూల్ పుత్తూరు క్రీడ మైదానంలో జరిగిన అంతర్ 17 ఇయర్స్ బాల బాలికలకు సాఫ్ట్ బాల్ జిల్లా స్థాయి జట్టు ఎంపిక పోటీలలో కార్వేటినగరం మండలం డిఎం పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న యశ్వంత్, ఏ కావేరి జిల్లాస్థాయి జట్టుకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవులు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో అభినందన సభను ఏర్పాటు చేసి క్రీడాకారులను వారికి క్రీడలలో చక్కటి శిక్షణ ఇస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు తిరుమల రాజును ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులుసరస్వతి, సుబ్రహ్మణ్యం రెడ్డి, రంజిత్, వెంకట రమణయ్య, హరిత, మాలతి, చిన్నయ్య శెట్టి రాములు, సుమతి, దేవయ్య, ఆశ, వ్యాయామ ఉపాధ్యాయుడు తిరుమల రాజు తదితరులు పాల్గొన్నారు.

సంఘాలు జీవనోపాదులు పెంచుకోవాలి: డిఆర్డిఏ పిడి తులసి



విశాలాంధ్ర -చిత్తూరు: స్వయం సహాయక సంఘాలు జీవనోపాదులను పెంచుకోవాలని చిత్తూరు డిఆర్డిఏ పిడి తులసి తెలిపారు. శుక్రవారం చిత్తూరులోని జిల్లా సమాఖ్య సమావేశ మందిరంలో నూతన జిల్లా సమాఖ్య ప్రతినిధుల ఆధ్వర్యంలో జిల్లా సమాఖ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి పిడి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల అభ్యున్నతి కోసం నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. స్వయం సహాయ సంఘ సభ్యులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని జీవనోపాదులను మెరుగుపరుచుకోవాల న్నారు. సంఘ సభ్యులు కేవలం వ్యక్తిగత రుణాలకే పరిమితం కాకుండా సమిష్టిగా చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. అయితే స్థానికంగా ఉన్న వనరులు మార్కెటింగ్ సదుపాయాలు పరిశ్రమల స్థాపన పై సంపూర్ణ పరిజ్ఞానాన్ని దృష్టిలో ఉంచుకుని కార్యాచరణకు సిద్ధం కావాల న్నారు. దీనివల్ల సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు పలువురికి ఉపాధి కల్పించవచ్చున్నారు. స్వయం సహాయ సంఘాలు ఏర్పాటుతో మహిళల్లో ఆర్థిక స్వావలంబన చేకూరిందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని సంఘాలు కొత్త ఆలోచనలకు రూపకల్పన చేయాలన్నారు. నేడు వడ్డీ లేని రుణాలతో మహిళలకు ఆటోలను కూడా అందించడం జరుగుతుందని దీన్ని అర్హత కలిగిన సంఘ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా స్వయం సహాయక సంఘాలు పలు రంగాల్లో రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచాయని ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలన్నారు. సర్ఫ్ బ్యాంక్ లింకేజీ డీజీఎం కేశవ్ కుమార్ మాట్లాడుతూ సంఘాల్లోని పొదుపునిధిని రుణాలు గా తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. దీని ద్వారా సంఘాలు ఆర్థికంగా బలోపేతం అవుతాయని చెప్పారు. బ్యాంకు రుణాలపైనే ఆధారపకుండా సంఘాల పొదుపునిధుల నుంచి రుణాల పొందడంలో అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు . దీన్ని దృష్టిలో ఉంచుకుని పొదుపునిధులను సంఘాలు సద్విని యోగం చేసుకోవాలన్నారు. మైక్రో ఫైనాన్స్ సంస్థలకు సంఘ సభ్యులు దూరంగా ఉండడం శ్రేయస్కరమన్నారు. ఈ సమావేశంలో కెనరా బ్యాంక్ జిఎం గణేష్, డిసిసిబి జనరల్ మేనేజర్ లిల్లీలు స్వయం సహాయ సంఘాలకు అందించే పలు పథకాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో డిపిఎంలువెంకటేష్,రవి,పలువురు ఏపీఎంలు జిల్లా సమాఖ్య ప్రతినిధులు డిఆర్డిఏ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రీగ్ మెమోరియల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన మంత్రి



విశాలాంధ్ర - చౌడేపల్లి: మండలంలో విజయ వాణి విద్యా సంస్థల మైదానంలో శుక్రవారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా టోర్నమెంట్ ని ప్రారంభించారు ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పటి నుంచి విజయవాడ సమస్యలు మా బడి పాఠశాల పలు రకాలైన పుస్తకాలను అచ్చు చేసి దేశమంతటా అందరు విద్యార్థులకు సులభ పద్ధతిలో అర్థమయ్యేలా పుస్తకాలను పంపించేసి నియోజకవర్గంలో విజయవాడ సమస్యలు మంచి పేరు సంపాదించుకున్నాయని విజయ వాణి మైదానంలో క్రీడలు నిర్వహించడం చౌడేపల్లి మండలంలో విద్యార్థులు చేసుకున్న పుణ్యమని తెలిపారు. మంత్రి సహాయ సహకారాలవల్లి ఈ క్రీడలు చౌడేపల్లికి వచ్చాయని తెలిపారు నియోజకవర్గ స్థాయిలో విద్యార్థిని విద్యార్థులు అన్ని క్రీడల్లో తమ ప్రతిభను కనబరిచారు పుంగనూరు పెద్దపంజాణి కాటు పేరి చౌడేపల్లి పులిచెర్ల రొంపిచర్ల మండలాల నుంచి విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నారు విద్యా సంస్థలు అధినేత చంద్రశేఖర్ గురుమూర్తి సుధాకర్ ఆహ్వానం పలికారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ మండల అధ్యక్షుడు అంజిబాబు ఎంపీపీ గాజుల రామ్మూర్తి జెడ్పిటిసి మెంబర్ దామోదర్ రాజు సర్పంచ్ వరుణ్ రూపినమ్మ సీఐ కృష్ణారెడ్డి ఎస్ ఐ రవికుమార్ పోలీస్ సిబ్బంది రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం

అందుబాటులో జిల్లా యంత్రాంగం: జే సి



విశాలాంధ్ర - బంగారుపాళ్యం: జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా అందిన అర్జీలను ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు సకాలంలో పూర్తి చేయాలని వివిధ శాఖ అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు ఆదేశించారు. శుక్రవారం బంగారుపాలెం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి గ్రామ, మండల స్థాయి అధికారులతో పాటు జిల్లా అధికారులు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా అందిన అర్జీలను ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు సకాలంలో పూర్తి చేయాలని, పరిష్కరించలేని పరిస్థితిలో అందుకు గల కారణాలను అర్జీదారులకు వివరించాలని తెలిపారు. అర్జీల పై తీసుకున్న చర్యలను 15 రోజుల అనంతరం స్వయంగా పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ కుమార రాజా, జడ్పీ సిఈఓ ప్రభాకర్ రెడ్డి, హౌసింగ్ పిడి పద్మనాభం, వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ ల అధికారులు మురళీ కృష్ణ,ప్రభాకర్, డీఎస్ఓ శంకరన్, జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ అధికారిణి రాజ్యలక్ష్మి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి చిన్నారెడ్డి, ఈడి ఎస్ సి కార్పొరేషన్ నర్సింహులు, డిటిడబ్ల్యుఓ మూర్తి , ట్రాన్స్ కో ఈఈ హరి, పిఆర్ ఈఈ చంద్రశేఖర్ రెడ్డి, పలమనేరు ఆర్డిఓ మనోజ్ కుమార్ రెడ్డి, డి ఎల్ డి ఓ రవి కుమార్, జిల్లా స్థాయి అధికారులు, ఎం పి పి అమరావతి, జడ్పీటిసి సోమ శేఖర్, తహసీల్దార్ అనిల్ కుమార్ రెడ్డి, ఎం పి డి ఓ హరి ప్రసాద్ రెడ్డి, ఈ ఓ పి ఆర్ డి దుర్గ ప్రసాద్, సంబంధింత అధికారులు పాల్గొన్నారు.

ఐరాల మండలంలో కేంద్ర జలశక్తి అభియాన్ కమిటీ బృందం



విశాలాంధ్ర- ఐరాల : కేంద్ర జలశక్తి అభియాన్ కమిటీ బృందం నోడల్ ఆఫీసర్ సచీంద్ర కుమార్, సైంటిస్ట్ డాక్టర్ సోమరేంద్రో సింగ్ లు ఐరాల మండలంలోని రెండు రోజులు పర్యటనలో భాగంగా 2022-2023 మరియు 2023-2024 సంవత్సరానికి సంబంధించి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అమృత సరోవర్ చెరువులు, కుంటలు, ఫారం పాండ్స్, మామిడి, పూల తోటలు, ఇంకుడు గుంతలు, జలజీవన్ మిషన్ వాటర్ ట్యాంక్, గ్రామ సచివాలయాలు, రైతు భరోసా, వైయస్సార్ ఆరోగ్య కేంద్రాలు జిగిల్ క్లియరెన్స్ ను పరిశీలించడం పరిశీలించడంతోపాటు వర్క్ ఆర్డర్స్ ఎం బుక్స్ ని పరిశీలించారు. వడ్రంపల్లి పంచాయతీ మిట్టపల్లి గ్రామం నందు ఉపాధి హామీ పథకం ద్వారా ఏర్పాటు చేసిన కుంటను 2022-2023 లక్షలు, మరియు వడ్రంపల్లి గ్రామానికి చెందిన రైతు ఎస్. వనజ కు చెందిన భూమిలో ఉపాధి హామీ పథకంతో 43 వేల తో ఏర్పాటు చేసిన ఫారం ఫౌండ్, ను, చినకాంపల్లి పంచాయతీ చినకాంపల్లి గ్రామానికి చెందిన ఎం శ్రీరాములు రెడ్డి మామిడి తోట నందు రూ.2.2.53 లక్షలతో ఉపాధి హామీ పథకంతో ఏర్పాటుచేసిన డాగ్ అవుట్ ఫారం పొందు ను, కాణిపాకం గ్రామం నందు రూ.71 వేలతో డ్వామా నర్సరీనీ, కామినాయినిపల్లి పంచాయతీ గ్రామం నందు రూ.17.74 లక్షలతో జలజీవన్ మిషన్ పథకం ద్వారా నిర్మించిన 20వేల లీటర్ల ట్యాంకును, కామినాయన పల్లి పంచాయతీ కొల్లంపల్లి గ్రామానికి చెందిన బి.కవిత భూమిలో ఉపాధి హామీ పథకం ద్వారా నాటుకున్న 1 04 మామిడి చెట్లను, చిన్న వెంకటం పల్లి గ్రామం నందు ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన రైతు భరోసా కేంద్రం ను, వైయస్సార్ ఆరోగ్య కేంద్రం ను, పాత పాల్యం పంచాయతీ ఒంట్రి వారి వారి పల్లి గ్రామానికి చెందిన కె. సిద్ధమ్మ పొలంలో ఒక ఎకరాలలో 3000 రోజా పూల మొక్కలను మరియు రెడ్డివారి పల్లికి చెందిన రాజారెడ్డి భూమి నందు రెండు వందల ఇరవై ఫ్రూట్స్ తోటను పలశీలించారు. ఈ కార్యక్రమంలో పిడి గంగాభవాని, ఏపీడీలు సునీల్ కుమార్, సుబ్రమణ్యం, ఎంపీడీవో నాగరాజు,ఏపీవోలు సంధ్యారాణి, బాల, లలిత, మీనా కుమారి, టి.ఎ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో మొత్తం ఓటర్లు 15,45,666

---- జిల్లా ముసాయిదా ఫోటో ఓటర్ల జాబితా విడుదల ----

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లా ముసాయిదా ఫోటో ఓటర్ల జాబితాను జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి షన్మోహన్ విడుదల చేశారు. మొత్తం ఓటర్లు 15,45,666 ఉన్నారని, ఇందులో 7,63,671 మంది పురుషులు, 7,81,887 మంది స్త్రీ లు, 108 మంది ట్రాన్స్ జెండర్ లు కలరని తెలిపారు. శుక్రవారం జిల్లా సచివాలయం నందు వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో డి ఆర్ ఓ ఎన్. రాజ శేఖర్‌తో కలసి జిల్లా ముసాయిదా ఫోటో ఓటర్ల జాబితాను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలో అత్యధికంగా పలమనేరు నియోజకవర్గం లో26 2453 మంది ఓటర్లు ఉండగా అత్యల్పంగా చిత్తూ నియోజక వర్గంలో 201609 మంది ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. పుంగ నూరు లో235220, నగిరిలో202437, గంగాధర్ నెల్లూరులో 2028 50, పూతలపట్టులో223326, కుప్పం లో217771 మంది ఓటర్లు ఉన్నట్లు వివరించారు. జిల్లాలోని అన్ని పోలింగ్ బూత్ లు, తహశీల్దార్, ఆర్డిఓ కార్యాలయాల వద్ద ముసాయిదా ఫోటో ఓటర్ల జాబితాను ప్రజల పరిశీలనార్థం ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కేంద్రాలలో ఫారం 6, 7, 8 ప్రింటింగ్ ఫారాలు ప్రజలకు ఉచితంగా అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. నవంబర్ 4, 5, డిసెంబర్ 2, 3 తేదీలలో ఓటర్ల జాబితా సవరణకు ప్రత్యేక శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరాల యందు బల్క్‌గా ఫారాలు ఇవ్వడం, స్వీకరిం చడం జరగదని తెలి పారు. ముసాయిదా ఫోటో ఓటర్ల జాబితా యందు ఏవైనా పొర పాట్లు, తప్పిదాలు ముద్రించబడినా, జాబి తాలో ఉన్న వారు ఏవై నా మరణించినా, శాశ్వతంగా వలస వెళ్ళి నా, అనర్హులైన ఓటర్ల వివరాలను సంబంధిత బూత్ లెవెల్ ఆఫీసర్ల దృష్టికి తీసుకువచ్చి తప్పిదములు లేని ఖచ్చితమైన ఓటర్ల జాబితాను తయారు చేయుటలో ప్రజలు సహకరించాలని కలెక్టర్ జిల్లా ఎన్ని కల అధికారి కోరారు. 2023 డిసెంబర్ 26 న క్లైములు మరియు ఆక్షేపణ ల పై విచారణ పూర్తి చేయుట, 2024 జనవరి 01న డేటాబేస్ లో వివరాలను అప్ లోడ్ చేసి, 2024 జనవరి 05న తుది జాబితా విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశం లో ఎలెక్షన్ సెల్ సూపరింటెండెంట్ బ్యూలా, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రతినిధి వరదేశి, భాస్కర్ లు, బి జే పి ప్రతినిధి శ్రీనివాస్, తెలుగు దేశం పార్టీ తరపున ఎస్. సురేంద్ర కుమార్, రాజసింహులు, వై. యస్. ఆర్ సి పి తరపున ఉదయ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పాడి పోషణలో మెళుకువలు పాటించాలి

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పాడి రైతులు పాడి పోషణలో మెలకువలు పాటించాలని అప్పుడే అధిక దిగుబడి సాధించవచ్చునని కల్లూరు పశువైద్యాధికారిముని చంద్ర అన్నారు. పులిచెర్ల మండలం పాతపేటలో శుక్రవారం పశు విజ్ఞాన బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి పాడి పశువుల సంరక్షణ, పశువులకు సోకే వ్యాధులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం పాడి పశువులకు మందులు పిచికారి చేసి, సూలు నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నటరాజ, ఏ హెచ్ ఏ ఖాదర వల్లి, పాడీ రైతులు పాల్గొన్నారు.

వర్ష దార ప్రాంత అభివృద్ధికి మూడు పంచాయతీలు ఎంపిక

విశాలాంధ్ర- పులిచెర్ల- కల్లూరు: పులిచెర్ల మండలం మతుకువారిపల్లె ,వెంకట దాసరి పల్లె, బోడి రెడ్డి గారి పల్లె పంచాయతీలు వర్షాధార ప్రాంతా అభివృద్ధి పథకానికి ఎంపికైనట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ తెలిపారు. వెంకట దాసరపల్లి రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకం పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ ఈ పథకం ద్వారా వేరుశనగ నూనె తీయు పరికరాలు, పాలీసర్ యం త్రాలు, మినీ దాల్ మిల్లు, మినీ పిండి మిల్లు తదితర వాటిని 50% సబ్సిడీపై అందజేస్తామని అన్నారు. ఈ అవకాశాన్ని రైతుల సద్విని యోగం చేసుకుని ఆర్థికంగా ముందు ఉండాలని ఏవో అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి దామోదర్, ఉప సర్పంచ్ వెంకట ముని, ఆర్బికే ఇంచార్జ్ రెడ్డి మంజుల తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి



విశాలాంధ్ర -పులిచెర్ల- కల్లూరు: మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి అన్నారు. పులిచెర్ల ఎంఆర్సి కార్యాలయంలో శుక్రవారం మండలం లోని ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు వంట పాత్రలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సిద్ధరామయ్య, వైస్ ఎంపీపీ రాశీ ప్రసాద్, వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు నాదముని రెడ్డి, గోవిందరెడ్డి, ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ గోవర్ధన్, సీఆర్పీలు వేణుగోపాల్ , మునీర్ అహ్మద్ ,మునీశ్వర, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన



విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలంలోని లద్దిగంపిఎస్సి కి చెందిన సూపర్వైజర్ రెడ్డమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం విజయ వాణి విద్యా సంస్థలు వైద్య పరీక్షలు నిర్వహించారు దాదాపు 2000 మందికి పైగా విద్యార్థిని విద్యార్థినిలు మెమోరియల్ టోర్నమెంట్ కు వచ్చిన పిల్లలకు వైద్య సేవలనుంచి విచారణ మందులు పంపిణీ చేశారు టోర్నమెంట్ కారణంగానే హెల్త్ క్యాంపు నిర్వహించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దీపావళి లైసెన్సులు కలిగిన వారు నిబంధనలు పాటించాలి: సిఐ

విశాలాంధ్ర - వి. కోట : దీపావళి పండుగ నేపథ్యంలో సీజనల్ లైసె న్సులు కలిగిన వారు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని స్థానిక అర్బన్ సి. ఐ. ఎస్. లింగప్ప అన్నారు. శుక్రవారం పి. ఎస్ లో లైసెన్సుదారులతో సమావేశం ఏర్పాటు చేసి దీపావళి పండుగ సందర్భంగా టపాసులు అమ్మకాలు జరుపుకోడానికి లైసెన్సులు రెన్యూవల్ చేసుకోవడంతో పాటు దుకాణాల ఏర్పాటు సందర్భంగా ఖచ్చితంగా నిబంధనలు పాటించాలి ఉంటుందన్నారు. అలాగే అనుమతులు లేకుండా జనావాసాల మధ్య అక్రమ నిల్వలు ఉంచితే కేసులు తప్పవని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సై మనోహర్ పాల్గొన్నారు.

సిబ్బంది సమయపాలన పాటించాలి

విశాలాంధ్ర - కార్వేటినగరం: సచివాలయం, ఉద్యోగస్తులు విధినిర్వహణలో సమయపాలన తప్పక పాటించాలని ఎంపీడీవా మోహన మురళీ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సచివాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధినిర్వహణలో ప్రభుత్వం నిర్ణయించిన సమయాన్ని తప్పక పాటించాలని ఆదేశించారు. విధినిర్వహణ రికార్డుల్లో సిబ్బంది సంతకం నమోదు చేయాలని లేని పక్షంలో వారికి గౌరహాజరు అయినట్లు చూపించి ఒక్క రోజు జీతాన్ని నిలిపి వేస్తామని హెచ్చరించారు. ఈ క్రమంలో భాగంగా పలు రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ వెంట పంచాయతీ ఈవో పీఎస్ మణి, సీనియర్ అసిస్టెంట్ జహీర్ ఖాన్, జూనియర్ అసిస్టెంట్ హరికృష్ణ, సిబ్బంది పలువురు ఉన్నారు.

ఐరాలలో బహుజన రాజ్యాధికారం చైతన్య సభ



విశాలాంధ్ర - ఐరాల : పూతలపట్టు నియోజకవర్గం బహుజన రాజ్యా ధికరా సభను ఐరాల మండల శుక్రవారం నిర్వహించినారు .బహుజన సమాజ్ పార్టీ ల నియోజక వర్గం కమిటీ మరియు ఐరాల మండల కమిటీ అధ్వర్యంలో సభ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధు లుగా రాష్ట్ర అధ్యక్షులు పరంజ్యోతి , రాష్ట్ర కో ఆర్డినేటర్ గురప్ప , రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌతమ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ , చిత్తూరు జిల్లా అధ్యక్షులు సురేంద్ర బాబులను ఐరాల మండల అధ్యక్షులు వెంకటస్వామి, బహుజన యువ నాయకుడు వినోద్ బాణ సంచా, డ్రమ్స్ కోలాటాల తో ఘన స్వాగతం పలికారు .మొదటగా బైక్ ర్యాలీ ని ముఖ్య అతిథులు జెండా ఊపి కానిపాకం అగరంపల్లి లో ప్రారంభించారు. అనంతరం ఐరాల మండల కేంద్రంలో ర్యాలీ గా సభకు చేరుకుని సభ అధ్యక్షులు గా పూతలపట్టు నియోజకవర్గం ఇన్చార్జి నాగేశ్వరరావు అధ్వర్యంలో సభ నిర్వహి ంచడం జరిగింది. విచ్చేసిన అతిధులు ప్రజలను ఉద్దేశించి అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం చేస్తుంది దేశం లో ఒక బహు జన సమాజ్ పార్టీ మాత్రమే .కావున రాబోయే ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీని పూతలపట్టు నియోజకవర్గం లో గెలిపించాలని కావున ప్రతి ఒక్కరూ ఏనుగు గుర్తు కి ఓట్లు వేయాలని దానికి త గినట్టు జిల్లా కార్యవర్గ సభ్యులు నియోజకర్గస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ బి. ఎస్.పి నాయకులుసి ద్ధమూర్తి ,విశ్వనాథం, కోదండ పాణి,నియోజవర్గ నాయకులు భాస్కర్,బాబు,చంద్రకళ, పోలవరం హరి,జయరామ్,రవి శంకర్,నాగరాజు, చెంగన పల్లె హరి,బాబు, చంద్రబాబు,నవీన్, గోవర్ధన్,మోహన్, బన్ని భరత్, కొత్తకోట రెడ్డి, మహి,ప్రకాష్,ప్రభు,యువతపార్టీనాయకులు తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ స్కీం అర్హులను గుర్తించడం



విశాలాంధ్ర- సదుం : సదుం మండలం మొరవపల్లి గ్రామ పంచాయతీ నందు గల చీకలచేను, చెరువు ముందర గొల్లపల్లి, గాదేవారిపల్లి మరియు కాలనీ నందు హౌసింగ్ స్కీం కింద అర్హత కలిగిన వ్యక్తులను గుర్తించుటకు చేపట్టిన కార్యక్రమం నందు ఎంపీడీఓ ప్రసాద్, హౌసింగ్ అరుల్ దాస్,పంచాయతీ కార్యదర్శి లోకేష్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ నదీమ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నందు సర్పంచ్ జగన్నాథం, నాయకులు రెడ్డెప్ప రెడ్డి, భగీరథ రెడ్డి,రామ్మూర్తి మరియు వాలంటీర్ లక్ష్మయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ మృతి



విశాలాంధ్ర - కార్వేటినగరం: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయప డిన మహిళ మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో గురు వారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్.ఐ కథనం మేరకు వివరా లిలా...మండల పరిధిలోని కేశవకుప్పం పంచాయతీ పసలవానిమిట్ట గ్రామానికి చెందిన దేవికమ్మ(54) తమ బందువులతో కార్వేటిన గరంలోని పల్లిపట్టు బస్టాండు వద్ద వేచి ఉన్న సమయంలో గుర్తు తెలియని వాహనం అతి వేగంగా వచ్చి ఢీ కొనడంతో దేవికమ్మకు తీవ్రగాయాలైయ్యాయి. దీంతో తమ బంధువులు ఓ ప్రైవేటు వాహనం ద్వారా తిరుపతి రుయాకు తరలించారు. అయితే ఆ మహిళ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. కటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ పేర్కొన్నారు.

జగనన్న సురక్షకు విశేష స్పందన భారీగా వచ్చిన జనం

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలంలోని దుర్గం పంచాయతీ చేరిన దాదేవల్లి స్కూల్ మైదానంలో నిర్వహించిన జగనన్న సురక్ష ప్రోగ్రాంకు పంచాయతీలోని కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి దాదాపు 600కు పైగా హాజరయ్యారు అందరికీ ఉచితంగా వైద్యం అందేలా చర్యలు చేపట్టడమే మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన కార్యక్రమాలు అత్యంత ప్రాముఖ్యమైన అయినది ఆరోగ్యం పేదలకు పైసా ఖర్చు లేకుండా ఉచిత వైద్య సేవలు ఆరోగ్యశ్రీ 108 104 గ్రామాల్లోకి వెళ్లి ప్రజలకు వైద్య సేవలు అందించిన ఘనత వైయస్సార్ పార్టీకే సాధ్యమని తెలిపారు దుర్గ సముద్రం సర్పంచ్ సరస్వతి ఆధ్వ ర్యంలో నిర్వహించారు బిపి షుగర్ కంటి పరీక్షలు ప్రథమ చికిత్సలు నిర్వహించి అందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశారు మండల వైద్యాధికారి పవన్ కుమార్ శ్రీధర్ వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు అంగ న్వాడీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ మోదీని ప్రధానిగా చేయడమే లక్ష్యంగా పనిచేయాలి



విశాలాంధ్ర -పాలసముద్ర : మళ్లీ నరేంద్ర మోదిని ప్రధాని చేయ డమే లక్ష్యంగా మనమంతా పనిచేయాలని శుక్రవారం నాడు మండ లంలోని రేణుక భవాని ఆలయంలో జరిగిన సమావేశంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ నాయుడు కార్యకర్తలను ఉద్దేశి ంచి మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు తరువాత మూడవ తేదీ జిల్లాకు రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురుందేశ్వరి పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించునున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భరత్‌ను ఆశీర్వాదించి ఎమ్మెల్యేగా గెలుపించండి

--- దుర్గా భరత్ ---



విశాలాంధ్ర - రామకుప్పం : చిత్తూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు ఎమ్మెల్సీ భరత్ ను రానున్న శాసనసభ ఎన్నికల్లో శాసనసభ్యులుగా పోటీ చేయనున్న భరత్ ను ఆశీర్వాదించి గెలిపించాలని ఆయన సతీమణి దుర్గా భరత్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని నారాయణ పురం తాండా కావలి మడుగు ననియాల తాండా గ్రామాల లో దీపావళి పండుగ సందర్భంగా ముందస్తు శుభాకాంక్షలు తెలుపుతూ మహిళలకు పసుపు కుంకుమ తో పాటు చీరలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024 లో రానున్న శాసనసభ ఎన్నికల్లో భరత్ కు ఆశీర్వాదించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు బాబురెడ్డి, కో కన్వీనర్ చంద్రారెడ్డి, ఎంపీపీ సుబ్రహ్మణ్యం, జెడ్పీటీసీ నితిన్, మండల కో ఆప్షన్ సభ్యులు బర్కతుల్లా, ఎంపీటీసీ వెంకట రమణ, కేశవరెడ్డి, యశ్వంత్ రెడ్డి, రవి నాయక్, మెహన్ నాయక్, మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

9 అంగన్వాడి కేంద్రాలకు ఉచితంగా పరికరాలు పంపిణీ



విశాలాంధ్ర - పలమనేరు :పలమనేరు పట్టణంలోని ఐసిడిఎస్ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న 9 అంగనవాడి కేంద్రాలకు ఉచితముగా వివిధ రకాల పరికరాలను అందించినట్లు దాత శ్రీపురం సీతారా మ య్య ఓ ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా శుక్రవారం పట్ట ణంలో గాంధీనగర్ అంగన్వాడి కేంద్రం నందు సిడిపిఓ ఇందిరా ప్రి యదర్శిని అధ్యక్షతన సమావేశం నిర్వహించి పంపిణీ చేశారు. 9 సెం టర్లకు ఫ్యాన్లు, గ్యాస్ స్టవ్లు, గ్లాసులు, జాల్స్, దివంగత దేశ నాయకుల ఫోటోలు తదితర వస్తువులను పంపిణీ చేశామన్నారు. వీటితోపాటు మండలంలోని 69 అంగన్వాడి కేంద్రాలకు తొందర్లో ఉచితంగా పరికరాలు అందజేస్తున్నట్లు దాత శ్రీపురం సీతారామ య్యతెలిపారు. భవి ష్యత్తులో మరెన్నో సేవ కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్ర మంలో సూపర్వైజర్ నజ్మా, పలమనేరు పరిరక్షణ సమితి నాయకులు నరసింహులు, నరేంద్ర, అంగన్వాడి వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విరుపాక్షమ్మకు విశేష పూజలు



విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం కల్లూరు విరుపా క్షమ్మ ఆలయంలో శుక్రవారం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయంలో ఉదయం అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు అర్చనలు ,పూజలు జరిపి నైవేద్యం సమ ర్పించి మహా మంగళారతి భావించారు. ఆలయ ప్రధాన అర్చకులు మంజునాథ దీక్షితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

ఆరోగ్య విద్యపై అవగాహన

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లె : బైరెడ్డిపల్లె వైద్యాధికారి ఆధ్వర్యంలో కమ్మనపల్లి కస్తూరిబా గాంధీ విద్యాలయం నందు సావిత్రి హెల్త్ ఎడ్యుకేటర్ ఆరోగ్య విద్య బోధిస్తూ దోమ కాటు వలన డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా, బోదకాలు , మెదడువాపు మొదలగు వ్యాధులు వచ్చునని కావున ప్రతి ఒక్కరు మురికి నీరు నిలువ లేకుండా చూసుకోవాలి ఇంటి పరిసరములు పరిశుభ్రంగా ఉంచుకోవాలి ఫ్రైడే డ్రై డే పాటించాలని దోమతెరలు వాడాలని దోమ కాటు ప్రమాదకరమని ప్రాణాంతకమని తెలిపారు మరియు చేతులు శుభ్రత వ్యక్తిగత శుభ్రత పోషకాహారం యొక్క ప్రాముఖ్యత గురించి తెలిపారు ఈ కార్యక్రమంలో టీచర్లు, ఏఎన్ఎం లక్ష్మి, పాల్గొన్నారు

మహిళా హత్య కేసులో నిందితుల అరెస్టు

విశాలాంధ్ర -చిత్తూరు:కుప్పం లో సంచలనం రేపిన ఒంటరి మహిళ హత్య కేసు లో నిందితులను అరెస్ట్ చేసినట్లు చిత్తూరు జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి తెలిపారు . శుక్రవారం చిత్తూరు పోలీస్ గెస్ట్ హౌస్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేవలం 10 రోజులలోనే హత్య కేసులో నిందితులైన 6 గురిని అరెస్ట్ చేసి సుమారు 110 గ్రాముల బంగారు నగలు 2,25,000 నగదును స్వాదీనం చేసుకున్నట్టు చెప్పారు. ఈనెల 17వ తేదీనకుప్పం మండలం, యలజనూరు గ్రామంలో 54 సంవత్సరాల సూర్యకాంత అనే ఒంటరి మహిళను గుర్తు తెలియని వ్యక్తులు త్రాడుతో గొంతు కి బిగించి అతి కిరాతకంగా చంపి శరీరం పై వున్న బంగారు నగలను ఇంటిలో ఉన్న 110 బంగారు ఆభరణాలు 2,25,000 రూపాయలను దొంగలించుకుని వెళ్లారని, హత్య జరిగిన అనంతరం కేసును సవాలు గా తీసుకుని ఈ కేసును ఛేదించడానికి ప్రత్యేక బృందం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పోలీసు జాగిలాలను వేలి ముద్రల నిపుణుల సహాయంతో అన్ని కోణాలలో దర్యాప్తు చేసి సాంకేతికత సాయంతో పరిశోదిస్తూ మరోవైపు ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలతో చిత్తూరు జిల్లాలోని పాత నేరస్తులను, పొరుగు రాష్ట్రలు అయిన తమిళనాడు, కర్ణాటక లోని పాత నేరస్తులని విచారించగా కుప్పం మునిసిపాలిటి కి చెందిన 5 గురు మరియు తమిళనాడు రాష్ట్రం తిరుపత్తూర్ జిల్లాకు చెందిన ఒకరిపై అనుమానం వచ్చి ఎంతో చాక చక్యంగా కుప్పం గవర్నమెంట్ ఆసుపత్రి వద్ద వారిని పట్టుకుని విచారించడం జరిగిందన్నారు.ఈ హత్య కేసులో ప్రాదాన నిందితుడు అయిన.పూర్ణచందు అను అతను జల్సాలకు అలవాటు పడి బెంగూళూర్ కి వెళ్ళి పబ్ లకు వెళ్తూ ఎంజాయ్ చేసేవాడని, గతంలో పూర్ణచందు నాన్న కామప్ప వాళ్ళ గ్రామనికే చెందిన శ్రీనివాసన్ అను అతని వద్ద ఏడు లక్షలు తీసుకుని కుప్పంలో ఇంటి స్థలం తీసుకున్నాడని, శ్రీనివాసన్ చనిపోయిన తరువాత అతని భార్య సూర్యకాంత సదరు డబ్బులను తిరిగి ఇవ్వమని ఒత్తిడి చేయగా పూర్ణచందు వాళ్ళ నాన్న కామప్ప ఇంటి స్థలమును అమ్మేసి 7 లక్షల రూపాయలు సూర్యకాంతకు ఇచ్చేసాడు. అనంతరం సూర్యకాంత భర్త చనిపోయిన తరువాత ఒంటరిగా ఉంటూ వడ్డీకి డబ్బులు ఇచ్చి ఫైనాన్స్ నడిపేదని తెలుసుకొని సూర్యకాంత వాళ్ళ ఇంటిలో డబ్బులు బంగారు ఎక్కువ ఉంటుందని సూర్యకాంతను చంపేసి వాళ్ళ ఇంటిలో వున్న డబ్బులను, బంగారును దొంగతనం చేయాలని నిర్ణయించుకుని పూర్ణచందు తన స్నేహితులైన సంపత్, మురళి, నవీన్ కుమార్,.తిరుపతి, అను వాళ్లకు చెప్పి పథకం ప్రకారం ఈనెల 17వ తేదీన సాయంత్రం గంటల మధ్యలో పూర్ణచందు తన స్నేహితులతో కలసి ఒంటరిగా వున్న సూర్యకాంత వాళ్ళ ఇంటిలోకి వెళ్ళి సూర్యకాంతను మాటల్లో దింపి అదును చూసుకొని త్రాడుతో గొంతు బిగించి చంపేసి

సూర్యకాంత ఒంటి పై వున్న కమ్మలు, మెడలో వున్న చైను, బీరువలో వున్న బంగారు నగలు మొత్తం సుమారు 110 గ్రాముల బంగారు ఆభరణాలు 2,25,000రూపాయల డబ్బులను తీసుకుని పారిపోయారు. అంతేకాక హత్యకు మునుపు గుడుపల్లి పోలీసు స్టేషన్ పరిదిలో ఒక ద్విచక్ర వాహనం కూడా దొంగతనం చేసినట్లు వివరించారు. అత్యంత సాంకేత పరిజ్ఞానంతో శుక్రవారం కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని నిందితులైన పూర్ణచంద్ర, సంపత్ మురళి ,నవీన్ కుమార్, తిరుపతి, తమిళనాడు రాష్ట్రానికి చెందిన దినేష్ లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 110 గ్రాముల బంగారును 2,25,00 రూపాయల నగదును నేరం చేయడానికి ఉపయోగించిన రెండు ద్విచక్ర వాహనములను, ఒక మచ్చు కత్తిని, ఒక ఉలిని, త్రాడును గుడుపల్లి పోలీసు స్టేషన్ పరిది లో దొంగతనం చేసిన ఒక బుల్లెట్ వాహనాన్ని స్వాదినం చేసుకున్నట్లు చెప్పారు.

నారా భువనేశ్వరికి జనసేన సంఘీభావం

- దేవర మనోహర్

విశాలాంధ్ర - చంద్రగిరి: నారా భువనేశ్వరి చేపట్టిన నిజం గెలవాలి కార్యక్రమానికి జనసేన నాయకులు సంఘీభావం తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలో ప్రారంభమైన నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నారావారిపల్లెలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ఆధ్వర్యంలో చంద్రగిరి నియోజకవర్గ జిల్లా కార్యదర్శి దేవర మనోహర్ జనసేన నాయకులు నారా భువనేశ్వరిని కలిసి నిజం గెలవాలి నిజమే గెలవాలి యాత్రకు సంపూర్ణ మద్దతు తెలిపి ఈ కార్యక్రమం విజయవంతం కావాలని అభినందనలు తెలియజేశారు. దేవర మనోహర్ మీడియాతో మాట్లాడుతూ ఏ ఆధారాలు లేకుండా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు పెట్టి బెయిల్ రాకుండా వ్యవస్థలును పక్కదారి పట్టిస్తూ పీడిస్తున్న జగన్ కు తొందరలో ప్రజలు బుద్ధి చెబుతారని తెలిపారు. నిజం గెలవాలి నిజమే గెలవాలని ఆలస్యం అయినా అతి త్వరలో చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా విడుదలవుతారని జనసేన టిడిపి ఉమ్మడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే విధంగా చంద్రగిరి నియోజకవర్గం లో ఉమ్మడిగా కలిసి పని చేస్తామని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ యొక్క రాక్షస ముఖ్యమంత్రిని శాశ్వతంగా జైలుకు పంపే విధంగా మరియు చంద్రగిరి నియోజకవర్గాన్ని పది సంవత్సరాలుగా పట్టిపీడిస్తూ రాక్షస పాలన చేస్తున్న చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పాలనను అంతమొందించే విదంగా జనసేన టిడిపి ఉమ్మడి కార్యాచరణ చేసి అతి త్వరలో నియోజకవర్గ స్థాయి మీటింగ్‌తో ఉమ్మడి అభ్యర్థిని గెలిపించే విధంగా ప్రణాళికలు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల అధ్యక్షులు సంజీవి హరి, వాక మురళి,సుబ్రహ్మణ్యం రాయల్, కిషోర్, రమేష్, వెంకట్ రాయల్, నాని, మురళి, జిల్లా కార్యదర్శి కలప రవి, జిల్లా సంయుక్త కార్యదర్శి బీగాల అరుణ, సీనియర్ నాయకులు చింతకాయల కృష్ణయ్య మరియు జిల్లా కమిటీ సభ్యులు ,రాష్ట్ర కమిటీ సభ్యులు , నియోజకవర్గ ఇన్చార్జిలు,జనసైనికులు వీరమహిళలు పాల్గొన్నారు.

భూ ఆక్రమణ పై న్యాయం చేయండి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: ఆక్రమణ భూమి ప్రశ్నిస్తే పరస్పర దాడులకు పాల్పడుతున్నారని మండలంలోని కాంపాళ్యం గ్రామానికి చెందిన జలంధర్ రెడ్డి శుక్రవారం పాత్రికేయ సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన కుమారులు పి.నరేందర్ రెడ్డి, కిరణ్ రెడ్డి లు మాట్లాడుతూ మా తల్లి వసుంధరమ్మ పేరు నీర్పాకోట గ్రామ సర్వే నెంబర్ 467లో సుమారు 2.25 ఎకరాల భూమి ఉన్నది సదరు భూమిని నా పెదనాన్న దేవదాస్ రెడ్డి ఆయన బామ్మర్ది వెంకటేశ్వర్ రెడ్డి లు భూమిని ఆక్రమిం చుకున్నారు. ఆ పై ఇంటి స్థలాలకు విక్రయిం చిన విధానంపై ప్రశ్నించి కోర్టు నోటీసులు పంపించినందుకు నా కుటుంబం పైకి కక్ష సాధింపులు చర్యలకు పాల్పడుతున్నారని వారు వేదన వెల్లడించారు మాకు ప్రాణహాని ఉన్నదని వాపోయారు. పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు. కుక్కంబాకం రెవెన్యూ పొలంలో సుమారు 10 ఎకరాల భూమిఉన్నది. అందులో నీలగిరితగిలం చెట్లు నాటి ఉన్నది.మూడు సంవత్సరాలు చెట్లను ట్రా క్టర్ ద్వారా ధ్వంసం చేశారు. మాకు జరిగిన అన్యాయంపై రెవెన్యూ అధికారులు పరిశీలించి న్యాయం చేయాలని పత్రికా ముఖంగా వెల్లడం చేస్తున్నాము.

ఈ పంట నమోదు చేసుకోవాలి:ఏవో భారతి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నుంచి ఈ-పంట నమోదులో మరిన్ని సంస్కరణలను ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ సీజన్‌లో తొలకరి వర్షాలు కాస్త ఆలస్యం కావడంతో ఇప్పటివరకు సాగు చేసుకున్న రైతులు ఈ పంట నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ మండల అధికారి భారతి రైతులు కోరారు. మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం ఖరీఫ్ సీజన్ వంటపై,ఈ పంట నమోదు కార్యక్రమం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక సమస్యలకు తావులేకుండా పకడ్బందీగా ఈ-పంట నమోదుకు శ్రీకారం చుట్టారు.ఇప్పటికే తిరుపతి,జిల్లా తో పాటు ఇతర జిల్లాలో కూడాఈ-క్రాప్ నమోదుకు కార్యక్రమం ఏర్పాటు చేశారు. సున్నా వడ్డీ పంట రుణాలతో పాటు పంట నష్టపరిహారం, పంటల బీమా, పంట కొనుగోలుకు ఈ-పంట నమోదే ప్రామాణికం కావడంతో చిన్నపాటి లోపాలకూ ఆస్కారంలేని రీతిలో ఈ-పంట నమోదు చేయాలని సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశించారు. మండలంలోని 14 రైతు భరోసా కేంద్రాలలో ఈనెల 29వ తేదీ లో సాగు చేసిన పంటల వివరాలు నమోదు చేయాలన్నారు. నూరు శాతం ఈ-క్రాప్ నమోదు కావాలని కోరారు. ఈ పంట నమోదు అయిన రైతులకు మాత్రమే పంటకు బీమా తో పాటు ప్రకృతి వైపరీత్యాలు వలన కలిగిన నష్టపరిహారం ప్రభుత్వం నుంచి సహాయం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు రేవతి రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో అరబిందో మెడికల్ క్యాంప్

విశాలాంధ్ర - నారాయణ వనం :మండల కేంద్రంలోని నారాయణవనం మండల బాలికల పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమము నిర్వహించారు.నారాయణవనం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల. నందు నిర్వహించారు. కార్యక్రమానికి సర్పంచ్ శారదా గణేష్.ఉపాధయాలు. అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు ఈ క్యాంపు కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమము నందు ప్రజలు అనేకమంది ఆరోగ్యపరిచులు చేసుకున్నారు గైనకాలజిస్ట్ ఆర్థోఫెడిక్స్ పీరియాటిక్ (చిన్నపిల్లల వైద్యులు) జనరల్ కళ్ళు పరీక్ష డాక్టరు వారిచే ఆరోగ్య పరీక్షలు నిర్వహించడము జరిగినది ఆరోగ్య పరీక్షలు చేసుకున్న వారికి ఉచితముగా మందులు ఇవ్వడం జరిగింది. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమము పేదల పాలిట శ్రీరామరక్ష అని పేదలందరికీ ఉచిత మెరుగైన వైద్యము అందుబాటులో ఉండాలని అందరూ ఆరోగ్యంగా ఉండాలని మంచి ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకమే జగనన్న ఆరోగ్య సురక్ష అని చర్పంచ్ శారదా గణేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలోఎచ్ ఎమ్. శశికళ. ఉపాధయాలు. డాక్టర్ దర్శిత్‌రాజ్.ఏఎన్ఎంలువిద్యార్థులు . ప్రజలు దత్తిదిరులు పాల్గొన్నారు.

ముక్కంటి నర్సరీకి 475 మొక్కలు విరాళం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ ఆధ్వర్యంలో నిర్వహించే నర్సరీకి హైదరాబాద్ వాస్తవ్యులు వర్ధన్ రెడ్డి శుక్రవారం సుమారు రూ.1.50 లక్షలు విలువ చేసే 475 మొక్కలను ఆయన మిత్రుడైన శ్రీకాళహస్తి వాస్తవ్యులు శ్యామ్ ద్వారా విరాళంగా అందజేశారు. ఇందులో 200 త్రిదళం బిల్వం, 30 వేప, 30 రావి, 30 మరి మొక్కలతో పాటు కొన్ని దేవతా మొక్కలు ఉన్నాయి. ఆలయ ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈ మొక్క లు స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజేశ్వరి, నర్సరీ ఇంచార్జి శివకుమార్, చైర్మన్ సీసీ సుదర్శన్ రెడ్డి, పసుపులేటి కామేశ్వరరావు, నర్సరీ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో 17,61,328 మంది ఓటర్లు

---- అన్ని రాజకీయ పార్టీల సమావేశంలో కలెక్టర్ ----

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: పారదర్శక ఓటర్ల జాబితా ప్రకటన కోసం చేపట్టే ఓటర్ల నమోదు ప్రత్యేక డ్రైవ్ పై ప్రజలు, పార్టీలు అవగాహన పెంచుకోవాలని తిరుపతి కలెక్టర్ వెంకట రమణా రెడ్డి కోరారు. ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటన, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈవీఎంల ఫస్ట్ లెవల్ చెకింగ్ (ఎఫ్.ఎల్.సి) ప్రక్రియ పరిశీలనకు సహకారం తదితర అంశాలపై శుక్రవారం సాయంత్రం కలెక్టర్ తన కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ముఖ్య ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో రాజకీయ పార్టీల ప్రతినిధులు తెలుగుదేశం నుంచి మనోహరాచారి, బీజేపీ నుంచి మేడసాని పురుషోత్తం నాయుడు (చంద్రగిరి నియోజకవర్గ ఇన్ చార్జి), వరప్రసాద్(తిరుపతి), వైసిపి నుంచి తిరుపతి రూరల్ మాజీ సర్పంచ్, మాజీ జడ్పీటిసి చంద్రమోహన్(మూలం బాబు రెడ్డి), కాంగ్రెస్ నుంచి చిరంజీవి, ఆమ్ ఆద్మీ పార్టీ నీరుగట్టు నగేష్, కాంగ్రెస్ వికాస్ రవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల సంక్షిప్త సవరణ -2024లో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితా మేరకు తిరుపతి జిల్లాలో 17,61,328 ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఈ ముసాయిదా ఓటర్ల జాబితా మేరకు ప్రత్యేక ఓటర్ల సంక్షిప్త సవరణ -2024 కోసం ఇప్పటికే 11 సార్లు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశాలు నిర్వహించి ప్రక్రియ వివరిం చామని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ముసాయిదా ప్రకటన జరుపుతున్నామని అన్నారు. ప్రత్యేక ఓటర్ల సంక్షిప్త సవరణ -2024 మేరకు పూర్తిస్థాయి ఓటర్ల జాబితాను 2024 జనవరి 5 న ప్రకటించడం జరుగుతుందని చెప్పారు. ఇందుకు శనివారం (నేటి) నుంచే దరఖాస్తులు తీసుకోవడం, ఇఆర్ఓ నెట్ క్లోజ్ అయ్యే సమయానికి ఉన్న పెండింగ్ దరఖాస్తులు పూర్తి స్థాయిలో పరిశీలించి అప్ లోడ్ చేయడం జరుగుతుందని వివరించారు. అలాగే ప్రత్యేక డ్రైవ్ కార్య క్రమాన్ని నవంబర్ 4,5 తేదీల్లో... డిసెంబర్ 2, 3 తేదిల్లో ప్రతి పోలింగ్ కేంద్రంలో బిఎల్ఓ లు ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటలవరకు అందు బాటులో ఉంటారని సద్విని యోగం చేసుకో వాలని అన్నారు. జిల్లాకు అందిన ఓటింగ్ యంత్రాల ఎఫ్.ఎల్.సి. ప్రక్రియ నవంబర్ 10 వరకు జరుగుతుందని, రాజకీయ పార్టీల ప్రతినిధులు తప్పక హాజరై సందేహాలు నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే రెగ్యులర్ గా హాజరవుతున్న ప్రతిని ధులు ఎఫ్ ఎల్ సి ప్రక్రియను సమావేశంలో వివరిస్తూ జిల్లా కల క్టర్ చేపట్టిన ఏర్పాట్లు, పరిశీలనకు వచ్చిన ప్రత్యేక ఎన్నికల అధికా రులు చెప్పిన విధానం వివరించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పెంచల కిషోర్, ఆర్డిఓలు తిరుపతి నిశాంత్ రెడ్డి, శ్రీకాళహస్తి రవిశంకర్ రెడ్డి, సూళ్ళూరు పేట- చంద్రముని, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ శ్రీని వాసులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు,ఎన్నికల సూపరింటెం డెంట్ సురేష్, తహసిల్దార్లు, ఇడిటిలు పాల్గొన్నారు.

ఆయుర్వేదాన్ని ప్రపంచవ్యాప్తం చేయాలి

జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం గోపాలవనంలో జనసేన పార్టీ నూతన కార్యాలయాన్ని శుక్రవారం ప్రారంభించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంఛార్జి వినుత కోటా పార్టీ కి వెన్నెముక అయిన ఆరు మంది జనసైనికుల చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. జనసైనికుల చేతుల మీదుగా కార్యాలయం ప్రారం భించడం పార్టీలో వారికి ఇచ్చే గౌరవంగా భావిస్తున్నట్టు వినుత ఈ సందర్భంగా తెలిపారు. వెంకట రమణ యాదవ్, ముదుసు గణేష్, షేక్ మున్నీ, పెరత్తూరు తులసీ రామ్, మూర్తి గారి గురవయ్య, మారయ్య అనే జనసైనికులు ఈ కార్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో శ్రీకాళహస్తి,తొట్టంబేడు, ఏర్పేడు, రేణిగుంట మండలాల నుంచి పెద్దసంఖ్యలోనాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

31న శ్రీకాళహస్తిలో జాబ్ మేళా

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 31వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటల నుంచి శ్రీకాళహస్తి పట్టణంలోని ఎస్వీయే ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు వారు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 10వ తరగతి లేదా ఇంటర్మీడియట్ లేదా ఐటిఐ లేదా డిప్లమో లేదా ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణత సాధించిన యువతీ యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు వినియోగించుకోవాలని వారు కోరారు. మరిన్ని వివరాలకు 7989509540, 8919889609 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని వారు విజ్ఞప్తి చేశారు.

శ్రీసిటీలో ఘనంగా స్పోర్ట్స్ డే

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : శ్రీసిటీ పారిశ్రామిక వాడలోని శ్రీసిటీ చిన్మయ్య విద్యాల య వారు శుక్రవారం వారం నాడు పాఠశాల ఆవరణలో 7 వ వార్షిక క్రీడా దినోత్సవం(స్పోర్ట్స్ డే)నీ ఘనంగా నిర్వహించారు.స్పోర్ట్స్ డే లో భాగంగా సాంస్కృతిక కార్యక్ర మా లు ఆకట్టుకున్నాయి.అన్ని తరగతుల వారికి పలు రకాల ఆటపో టీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్మయ్య విద్యాలయ ప్రిన్సి పాల్ భువనేశ్వరి మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులలో మానసిక ఉత్తేజం,శారీరక పటిష్టత,ఆలోచన విధానంలో సృజ నాత్మకత పెంపొందించడంలో భాగంగా ప్రతి ఏటా స్పోర్ట్స్ డే నీ ఘ నంగా నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. అనంతరం ఆటపో టిలలో విజేతలకు ప్రిన్సిపాల్ భువనేశ్వరి, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న చేతుల మీద బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ,విద్యార్థుల తల్లిదం డ్రులు, పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులపాల్గొన్నారు.

నేటి రాత్రికి ముక్కంటి ఆలయంలో గ్రహణ కాలాభిషేకం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: చంద్ర గ్రహణం పురస్కరించుకుని తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో శనివారం రాత్రి గ్రహణ కాలాభిషేకం నిర్వహించనున్నట్లు కార్య నిర్వహణాధికారి కేవీ సాగర్ బాబు తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. చంద్ర గ్రహణం స్పర్శ కాలం ఆదివారం ఉదయత్ పూర్వం 1గంటకు.... చంద్ర గ్రహణ మధ్య కాలం ఉదయత్ పూర్వం 1.45 గంటలకు...చంద్ర గ్రహణ మోక్ష కాలం ఉదయత్ పూర్వం 2.30గంటలకు ఉంటుందన్నారు. ఈ కాలాల్లో జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామికి గ్రహణ కాల విశేష అభిషేకం, ధూప, దీప నైవేద్యాలు సమర్పించనున్నట్లు ఈవో సాగర్ బాబు తెలిపారు.

సత్యవేడు పీఎస్ పనితీరు భేష్ : డీఎస్పీ

విశాలాంధ్ర- సత్యవేడు:సత్యవేడు పోలీస్ స్టేషన్ పనితీరు భేష్గా ఉందని పుత్తూరు డిఎస్పి శ్రీనివాసరావు కితాబునిచ్చారు. వార్షిక తనిఖీల్లో భాగంగా సత్యవేడు పోలీస్ స్టేషన్,సర్కిల్ కార్యాలయంను ఆయన శుక్రవారం సందర్శించారు.పోలీస్ స్టేషన్లో వివిధ కేసులకు సంబంధించిన ఫైల్సును,రికార్డులను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సత్యవేడు పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు అదుపులోనే ఉన్నాయని వివరించారు.అయితే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రెండు హత్య కేసులను చేదించాల్సి ఉందన్నారు.రేపల్లెవాడ దగ్గర జరిగిన మాజీ వాలంటీర్ మునిశేఖర్ హత్య,సత్యవేడు పట్టణం చెన్నై రోడ్డులో జరిగిన కుదిరి వ్యాపారస్తుడు మైఖేల్ రాజా హత్య కేసుల విచారణ వేగవంతంగా చేసి వీలైనంత త్వరలో ఈ కేసులను చేదించాలని అధికారులను ఆదేశించామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ పరిశీలనలో సర్కిల్ ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్ రెడ్డి,ఎస్సైలు శ్రీకాంత్ రెడ్డి, నాగార్జున రెడ్డి,ఓబయ్య తదితరులు ఉన్నారు.

డాక్టర్ రెడ్డీస్ ఈ కామర్స్ వెబ్సైట్ ప్రారంభం

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్: డాక్టర్ రెడ్డీస్ లేబరేటర్స్ డైరెక్టు టూ కస్టమర్ పేరుతో ఈ కామర్స్ వెబ్ సైట్ ను ప్రారంభించిందని డాక్టర్ రెడ్డీస్ బ్రాండెడ్ మార్కెట్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎంవి రమణ తెలిపారు. స్థానిక తిరుమల బైపాస్ రోడ్ లో ఉన్న ప్రైవేటు హెూటల్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మధుమేహ రోగులు కోసం తమ అనుబంధం కంపెనీ శ్వాస్ వెల్నెస్ లిమిటెడ్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. సిఈఎల్ ఈవిబిడిఏ డబ్ల్యుఈఎల్ ఎల్ - ఎన్ ఈ ఎస్ ఎస్.కం పేరుతో డిసి వెబ్ సైట్ ను ప్రారంభించిందన్నారు. టైప్ 2 మధుమేహ రోగులకు వన్ స్టాప్ సొల్యూషన్ గా ఇది పనిచేస్తుందని వెల్లడించారు. అన్ని విధాల పరీక్షించిన తర్వాతే ఈ వెబ్సైట్లో ఉత్పత్తులను విక్రయించడానికి ఎంపిక చేస్తామన్నారు. వెబ్సైట్లో బుక్ చేసుకున్న వారికి ప్రస్తుతం దేశవ్యాప్తంగా 18 వేల పిన్కోడ్ ప్రాంతాల్లో ఉత్పత్తులు డెలివరీ చేస్తున్నట్లు వెల్లడించారు. వెబ్సైట్లు ద్వారా టైప్ టు, ఫ్రీ డయాబెటిక్ రోగులకు భోజనం, పర్సనలైజేడ్ డైటరీ, హెల్త్ ఇన్ఫర్మేషన్ వంటి సేవలు కూడా అందిస్తున్నామని తెలిపారు. వీటిని రోగులు, వారి సహాయకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రక్తదానం సామాజిక బాధ్యత

డీఎస్పీ సూర్య నారాయణ రెడ్డి

విశాలాంధ్ర - గూడూరు : యువత రక్తదానాన్ని సామాజిక బాధ్యతగా గుర్తించాలని డీఎస్పీ సూర్య నారాయణ రెడ్డి అన్నారు. గూడూరు పట్టణ సమీపంలోని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో పోలీసు అమర వీరుల దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరం నిర్వ హించారు. పోలీసులు, యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భం గా డీఎస్పీ సూర్య నారాయణ రెడ్డి రక్తదాతలను అభినందించారు. అనేక రోడ్డు ప్రమాదాలు, ప్రసవ సమయంలో రక్తం లేక ఎంతోమంది చనిపోతున్నారని రక్తదానం చేయడం వలన ఎంతో మంది ప్రాణాలు కాపాడవచ్చున్నారు. విద్యార్థులు వారి కళ్ళ ఎదుట జరుగుతున్న నేరాలపై పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐలు దశరథ రామారావు, హజరత్ బాబు, వెంకటేశ్వరరావు, ఎస్ఐ అంజిరెడ్డి, కళాశాల ఏవో రామయ్య, డాక్టర్లు పాల్గొన్నారు.

9వ బెటాలియన్లు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - వెంకటగిరి: 9వ బెటాలియన్ లో మెగా మెడికల్ క్యాంపు జరిగినది. ఈ మెడికల్ క్యాంపు నందు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం 2023 వారోత్సవాలలో సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ రక్తదాన శిబిరంలో 34 మంది పోలీసు సిబ్బంది రక్తదానం చేశారు. మెడికల్ క్యాంపు లో భాగంగా ఫిరోజ్ డెంటల్ హాస్పిటల్ వారిచే మరియు రమాదేవి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ తిరుపతి వారిచే మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగినది. ఈ క్యాంపు నందు ముఖ్యఅతిథిగా అడిషనల్ కమాండెంట్ ఎం అరుణ్ బోస్, అసిస్టెంట్ కమాండెంట్స్ ఎన్టీవీ రామ్ కుమార్,

ఆనంద్ కన్నా, ఎంఎల్ మనోహర్, ఏవో చంద్రమౌళి, ఇతర డాక్టర్స్ అందరూ పాల్గొన్నారు. ఈ మెడికల్ క్యాంపు ను బెటాలియన్ చుట్టుపక్కల ఉన్న గ్రామాలలోని ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. అనంతరం వారికి భోజన వసతి కల్పించడం జరిగినది.



విశాలాంధ్ర
తిరుపతి జిల్లా

దారి కోసం ఒంటరి మహిళ పోరాటం - పట్టించుకోని తహసీల్దార్

---- నేదురుమల్లి ఆదేశాలు బేఖాతారు ----



విశాలాంధ్ర -బాలాయపల్లి : మండలంలోని మన్నూరు గ్రామానికి చెందిన చీకటపల్లి బుజ్జమ్మ అను ఆమె ఒంటరి మహిళ ఆమెకు ఉన్నది అర ఎకరం పొలం అందులో నిమ్మచెట్లు సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తుంది.ఆమె పొలంలోకి పోయే దారితో పాటు చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ భూమి ని కొందరు ఆక్రమణదారులు ఆక్రమించి ఆమెకు దారి లేకుండా చేశారు.అప్పటినుండి తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు.ఎవ్వరికి చెప్పుకోవాలో తెలియని ఆ మహిళ నడుము లోతు నీళ్ళల్లో ఈదుకుంటూ పోయి వ్యవసాయం చేసుకుంటుంది. అయితే గత నెలలో జరిగిన గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం లో భాగంగా గ్రామానికి వచ్చిన నేదురు మల్లి రాంకుమార్ రెడ్డి తమ సమస్యను విన్నవించుకుంది. దీనిపై స్పందించిన ఆయన వారంలోగా సమస్య ను పరిష్కరించాలని తహసీల్దార్ శ్రీనివాసులు ను ఆదేశించారు. అయితే పరిష్కారం మాట అటు ఉంచితే కనీసం క్షేత్రస్థాయిలో పరిశీలించిన పాపాన పోలేదు .నేదురుమల్లి ఆదేశాలే పట్టించుకోవడం లేదంటే ఇంక మండలం లోని సామాన్య ప్రజల పరిస్థితి ఏంటో అని మండలంలోని ప్రజలతో పాటు అధికార పార్టీ నాయకులు చెవులు కొరుక్కుం టు న్నారు. ఇప్పటికైనా తహసీల్దార్ స్పందించి న్యాయం చేయాలని ఆమె కన్నీటి పర్యంతమవుతున్నారు.

రక్తదానం చేయడం ప్రతి పౌరుడు బాధ్యతగా తీసుకోవాలి

----- రక్తదాన శిబిరం ప్రారంభోత్సవంలో పుత్తూరు డిఎస్పి శ్రీనివాసరావు -----

విశాలాంధ్ర- సత్యవేడు: రక్తదానం చేయడం ప్రతి పౌరుడు బాధ్యతగా తీసుకోవాల్సి ఉందని పుత్తూరు డిఎస్పి శ్రీనివాసరావు చెప్పారు.పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాల పురస్కరించుకొని శుక్రవారం సత్యవేడు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల ప్రాంగణంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ శివ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ఆయన ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా డిఎస్పి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆసుపత్రిలో చేరే ప్రతి ఏడుగురిలో ఒకరికి రక్తం అవసరం అవుతున్నట్టు గణాంకాలు సూచిస్తున్నాయన్నారు. పైగా రక్తదానం చేయడం వల్ల పలు రకాల ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉందన్నారు.రక్తదానం చేయడం మరొకరికి ప్రాణ బిక్ష పెట్టినట్లే అవుతుందన్నారు.దీంతోపాటు రక్తం దానం ఇవ్వడం వల్ల వాటిని వైద్య పరీక్షలు నిర్వహించి రతహీనత,అంటు వ్యాధులు ఉంటే బయటపడుతుందన్నారు.స్వచ్ఛందంగా రక్తం ఇవ్వడానికి విద్యార్థులు, ఆటో డ్రైవర్లు,పోలీస్ సిబ్బంది ముందుకు రావడం ఆయన అభినందించారు.సిఐ శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల శరీరంలో ఇనుము స్థాయిలను అదుపులో ఉంచుతుందన్నారు.తద్వారా గుండె జబ్బుల ప్రమాదాలు తగ్గే అవకాశం ఉన్నట్టు వైద్యులు చెబుతున్నట్టు ఆయన పేర్కొన్నారు. తదనంతరం తిరుపతి ఎస్వీఎస్ చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్ మోపురు భాస్కర్ నాయుడు ఆధ్వర్యంలో సాంకేతిక నిపుణులు రఘు, కృష్ణ, బాలచంద్ర,మమత, కుమార్, కార్తికేయ తదితరుల బృందం పలువురు రక్తదాతల నుంచి రక్తాన్ని సేకరించారు.ఒక్కొక్కరి నుంచి ఒక్కో యూనిట్ రక్తం సేకరించినట్టు ట్రస్ట్ కోఆర్డినేటర్ చెప్పారు.ప్రధానంగా సీఐ శివకుమార్ రెడ్డి,సత్యవేడు ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి,ఇతర పోలీసు సిబ్బంది సైతం స్వచ్ఛందంగా రక్తం దానం చేశారు.శుక్రవారం జరిగిన రక్తదాన శిబిరంలో 78 మంది రక్తం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ సురేష్,సత్యవేడు ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి,వరదయ్యపాలెం ఎస్సై నాగార్జున రెడ్డి,నాగలాపురం ఎస్ఐ ఓబయ్యా, గ్రామ సర్పంచ్ మంజుల రమేష్,డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు,మహిళా పోలీసులు సునీత,సుకన్య,చంద్రకళ, జ్యోష్ణ,ఎస్ ప్రత్యూష, ప్రియాంక,నిహారిక,పలువురు రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.

యన్నం ప్రసాద్‌కు ఎమ్మెల్యే కోనేటిఆదిమూలం పరామర్శ

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : సీఎస్ఆర్ నిధులతో అసంపూర్తి కాంబాక్కం రహదారిని పూర్తి చేయాలని అవంతి లెదర్ కంపెనీ ప్రతినిధులను కోరిన ఎమ్మెల్యే అనారోగ్యంతో బాధపడుతున్న సీఎల్ఎన్ పల్లి ఎంపీటీసీ భర్త యన్నం ప్రసాద్‌ను వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కోనేటి ఆది మూలం శుక్రవారం పరామర్శించారు. వరదయ్యపాలెంలో యన్నం ప్రసాద్ స్వగృహానికి చేరుకుని అనారోగ్య కారణాలని ప్రస్తుత ఆరోగ్యస్థితి యోగక్షేమాలను ఆర తీశారు. మందు లను తీసుకుంటూ ధైర్యంగా ఉండాలని కోరారు.అనంతరం మండలంలో ప్రగతి పనులను గురించి స్థానిక నాయకులతో చర్చించారు. అసంపూర్తిగా నిలిచిపోయిన కాంబాక్కం రహదారికి సీఎస్అర్ నిధులతో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అవంతి పరిశ్రమ ప్రతినిధులకు సూచించారు.కార్యక్రమంలో వైసీపీకన్వీనర్ దయాకర్ రెడ్డి, జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు, రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్ బాబు, సచివాలయాల జేసీఎస్ కన్వీనర్ చిన్నా వైసీపీ యూత్ ప్రెసిడెంట్ వినోద్ యాదవ్, సర్పంచ్ లు దుద్దు వేణు, దీప నరేంద్ర, ఉప సర్పంచ్ దేవెళ్ళ మహేంద్ర నాయకులు శివ యాదవ్, యన్నం కుమారస్వామి యన్నం రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీఏకు ఎంపికైన విశ్వం పూర్వ విద్యార్థి ప్రవీణ్‌ను అభినందించిన ఎంఎల్‌సీ

విశాలాంధ్ర - తిరుపతి : యూనియన్ పబ్లిక్ సర్వీసెస్ కమిషన్ నిర్వహించిన నేషనల్ డిఫెన్స్ అకాడమీ జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలో విశ్వం విద్యా సంస్థల పూర్వ విద్యార్థి గువ్వల ప్రవీణ్ కుమార్ ఎంపికైనట్లు కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్.విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రవీణ్ ను ఎంఎల్సి, అప్పు స్మా రాష్ట్ర అధ్యక్షులు ఎం.వీ.రామచంద్ర రెడ్డి,విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్. విశ్వనాథ్ రెడ్డి మరియు అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వచందన్ రెడ్డి జ్ఞాపికను అందచేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రామచంద్రరెడ్డి మాట్లాడుతూ తిరుపతి విశ్వం విద్యా సంస్థలో స్కూల్ సిలబస్ తో పాటు జాతీయ స్థాయిలో సైనిక్,నవోదయ,మిలిటరీ స్కూల్స్ వంటి పోటీ పరీక్షలకు ఉత్తమ శిక్షణ ఇస్తూ అత్యుత్తమ ఫలితాలను,మార్కులు మరియు ర్యాంకులను సదిస్తునట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో విశ్వ నాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసు నుండి సైనిక్ మరియు మిలిటరీ స్కూల్ ఎంట్రన్స్ టెస్ట్ లో అర్హత సాధించి ఎన్డీఏ మరియు ఎన్ఏ వంటి ప్రవేశ పరీక్ష ద్వారా దేశ రక్షణ విభాగంలో ఉన్నత అధికారులుగా ఎంపిక అవచ్చు అని తెలిపారు, గత 33 సంవత్సరాలుగా జాతీయ స్థాయిలో జరిగే సైనిక్, నవోదయ, మిలిటరీ స్కూల్స్ వంటి పోటీ పరీక్షలకు తమ సంస్థలో శిక్షణ పొంది జాతీయ స్థాయిలో ఉత్తమ ఫలితాలతో పాటు అత్యుత్తమ మార్కులు మరియు ర్యాంకులను 1000 కు పైగ విశ్వం విద్యార్థులు సాధించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రవీణ్ తండ్రి నాగరాజు మాట్లాడుతూ విశ్వం లో సైనిక్ కోచింగ్ తో కలికిరి సైనిక్ స్కూల్లో సీటు సాధించి,తద్వారా ఎన్డీఏ కు ఎంపికైనట్లు తెలిపారు.ఈ విజయానికి ముఖ్యకారణమైన విశ్వం విద్యా సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు.

సిమెంట్ బస్తాలు మాయం

- మండల సర్వసభ్య సమావేశంలో గ్రామ సర్పంచి రవిరెడ్డి అధికారుల నిలదీత

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలం చెన్నేరి జగనన్న కాలనీలో నిర్మిస్తున్న పక్కా గృహాలకు సంబంధించి పలువురు లబ్ధిదారులకు సిమెంటు బస్తాలు ఇవ్వకనే ఇచ్చినట్టు నమోదు చేయడంపై దాసుకుప్పం గ్రామ సర్పంచ్ రవి రెడ్డి అధికారులను నిలదీశారు.శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ప్రతిమ అధ్యక్షతన,ఎంపీడీవో చంద్రశేఖర్ పర్యవేక్షణలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ముఖ్య అతిథులుగా జడ్పీటీసి విజయలక్ష్మి,వైస్ ఎంపీపీ సరోజిని తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సభ్యులు పలు సమస్యలను లేవనెత్తారు.చెన్నేరి జగనన్న కాలనీలో దాదాపు 352 మందికి సిమెంటు బస్తాలు ఇవ్వగానే ఇచ్చినట్టు నమోదు చేశారని గ్రామ సర్పంచ్ రవి రెడ్డి ఆరోపించారు.దీనికి సంబంధించి హౌసింగ్ అధికారులను నిలదీశారు. హౌసింగ్ నిర్మాణాలపై పూర్తిగా పర్యవేక్షణలోపించడంతో ఇలాంటివి చోటు చేసుకుంటున్నట్టు ఆయన సభ దృష్టికి తీసుకొచ్చారు. నియోజకవర్గ కేంద్రమైన సత్యవేడులో ఉండాల్సిన డిఈ కార్యాలయం నాగలాపురంలో కొనసాగడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.సత్యవేడు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలకు వచ్చిందే తడవుగా డెలివరీ కేసులను తిరుపతి,శ్రీకాళహస్తి వైద్యశాలకు వైద్యులు సిఫార్సు చేస్తున్నట్టు సభ్యులు పలువురు సభ దృష్టికి

తెచ్చారు.అయితే దీనిపై ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సురేష్ జోక్యం చేసుకొని అనస్తియా వైద్యులు లేకపోవడం వల్ల కొన్ని డెలివరీ కేసులను పెద్ద ఆసుపత్రులకు సిఫార్సు చేస్తున్నట్టు సమాధానం ఇచ్చారు.ఇకపై ప్రభుత్వ బడుల్లో చదువుకుంటున్న విద్యార్థుల హాజరు 75 శాతం ఉంటేనే అమ్మ ఒడి పథకానికి అర్హులవుతారని ఎంఈఓ రవి పేర్కొన్నారు.భూముల రీసర్వే ప్రక్రియ మండలంలో 31 గ్రామాలకు గాను ఏడు గ్రామాల్లో సర్వే పూర్తి అయినట్టు స్థానిక తహసిల్దారు షేక్ జరీన చెప్పారు.భూసర్వే లోను ముటేషన్ పూర్తి చేస్తున్నట్టు ఆమె వివరించారు.సచివాలయ భవన నిర్మాణాలకు సంబంధించి 42 గాను ఇప్పటివరకు 10 మాత్రమే తుది దశకు చేరుకున్నట్టు పంచా యతీరాజ్ ఇన్చార్జి దేవిప్రసాద్ పేర్కొన్నారు.పక్కా గృహాల నిర్మాణానికి సంబంధించి 1732 గాను 652 ఇండ్లకు పునాదులు పూర్తి కాలేదని హౌసింగ్ ఇన్చార్జి ఏఈ సుబ్రహ్మణ్యం సభ దృష్టికి తెచ్చారు. వైయస్సార్ క్రాంతి పదంలో ఇటీవల కొందరు సంఘ మిత్రుల చేతివాటంపై ఆరోపణ రావడంతో విచారణ జరిపినట్టు వైయస్సార్ క్రాంతి పదం ఏపిఎం స్వర్ణలత పేర్కొన్నారు.అయితే అవినీతికి పాల్పడుతున్న సంఘమిత్రల తొలగింపు అంశం తమ పరిధిలోకి రాదన్నారు.వీటిపై డ్వాక్రా సంఘాలకు అధికారం ఉందన్నారు.వ్యవసాయ శాఖ చర్చ సందర్భంగా ఏవో మురళి మాట్లాడుతూ ప్రస్తుతం ఈ క్రాపింగ్ నమోదు చేస్తున్నామన్నారు.దీనివల్ల పంటల బీమాకు ప్రీమియం సొమ్మును ప్రభుత్వమే తెలుస్తుంది అన్నారు.అయితే రెవెన్యూ చర్చ సందర్భంగా జడ్పిటిసి విజయలక్ష్మి జోక్యం చేసుకుంటూ గ్రామ సచివాలయాల్లో సక్రమంగా పనులు కావడం లేదంటూ కొందరు సర్పంచులు ఎంపీటీసీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్టు చెప్పారు.ఎన్నికలు సమీపిస్తున్న వేళ స్థానిక ప్రజాప్రతిని తీసుకొచ్చే సమస్యలను కూడా ఎప్పటికప్పుడు అధికారులు పరిష్కరించాలని ఆమె కోరారు.అలాగే ఏదాదిగా పెండింగ్ పడుతున్న అలిమేలు మంగాపురం గ్రామ సచివాలయ స్థల సమస్యను జిల్లా అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని స్థానిక తహసిల్దార్ షేక్ జరీనాను కోరారు.ఈ నేపథ్యంలో ఎంపీపీ ప్రతిమ సభను ఉద్దేశించి మాట్లాడుతూ సభ్యులు లేవనెత్తిన సమస్యలను అధికారులు పరిష్కరించాలన్నారు. అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తేనే సమస్యలు తీరుతుంది అన్నారు.ఈ సమావేశంలో చెరివి విద్యుత్ శాఖ ఏ ఈ జగదీష్,వెటర్నరీ డాక్టర్ గోవిందరాజు భాస్కర్,దాసుకుప్పం,చిన్న పాండూరు వైద్యులు డాక్టర్ గుణశేఖర్, లావణ్య,ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకటరమణ,ఇరిగేషన్ ఏఈ బాబు,ఆర్అండ్బి ఏఈ ఇబ్రాయిల్ , ఆర్డబ్ల్యూఎస్ ఏఈ భానుప్రకాష్,ఉపాధి ఏపీవో కృష్ణయ్య, ఐసిడిఎస్ అధికారిని దేవకుమారి,సత్యవేడు పంచాయతీ సెక్రెటరీ మునిరవికుమార్,హార్టికల్చర్ అధికారిని రాధా రాణి,పలువురు ఎంపీటీసీలు గ్రామ సర్పంచ్లు పాల్గొన్నారు,